# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య    సంచలన దినపత్రిక

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్  సంపుటి : 04  సంచిక : 03  ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య  పేజిలు : 08  బుదవారం 25-02-2026  సెల్ : 9440912389, 9490315559  వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





భోలేబాబా, వైష్ణవి వంటి సంస్థలు లబ్ధి పొందాయి



సర్కారు ఉద్యోగులకు 'ఆరోగ్యం, బీమా'

# నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు

- ★తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడేది లేదన్న సీఎం రేవంత్
- ★నీటి సమస్యలపై అసెంబ్లీలో చర్చకు రావాలని కేసీఆర్‌కు సూచన
- ★కాళేశ్వరం ప్రాజెక్టును వృథాగా పోనివ్వమని స్పష్టం
- ★రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ
- ★దేవాదుల భూసేకరణకు రూ. 600 కోట్లు కేటాయిస్తామని ప్రకటన



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు నదీ జలాలను మళ్లించేందుకు తాను మద్దతిస్తున్నానంటూ చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. మిగతా..2లో

## డీజీపీ గారూ... అవి ఫేక్ న్యూస్ క్లిప్పింగ్స్




- ●సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా ఫేక్ న్యూస్ క్లిప్పుల ప్రచారం
- ●ఇది పోలీసు వ్యవస్థ విశ్వసనీయతపై జరుగుతున్న దాడి అని హరీశ్ రావు ఆరోపణ
- ●ఫేక్ న్యూస్ వెనుక ఉన్నవారికి సీఎం అండదండలు ఉన్నాయా అని ప్రశ్న
- ●దుష్ప్రచారం చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

## తిరుమల అప్‌డేట్: 25 కంపార్ట్‌మెంట్లలో భక్తులు.. భారీగా హుండీ ఆదాయం




తిరుమలలో భారీగా కొనసాగుతున్న భక్తుల రద్దీ

సర్వదర్శనానికి సుమారు 15 గంటల సమయం



## ప్రభుత్వ వైఫల్యమే కారణం.. కల్తీ పాల ఘటనపై జగన్ ఫైర్

రాజమండ్రిలో కల్తీ పాలతో నలుగురి మృతి!

ఈ ఘటనపై మాజీ సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతి

ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ

ఒకే పాల వ్యాపారి నుంచి పాలు కొన్న బాధితులు

పలువురి పరిస్థితి విషమం.. ఆసుపత్రిలో చికిత్స

అమరావతి: రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి నలుగురు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మిగతా..2లో

# ఏపీ మోడల్‌గా ఉండాలి

## తపాలాశాఖ సేవలను మరువలేం

- ●జీడీఎస్‌ల ద్వారా రాష్ట్రప్రభుత్వ పౌరసేవలు
- ●ఏపీలో ఎలక్ట్రిక్ సైకిల్ మోడల్‌కు శ్రీకారం చుట్టండి
- ●గుంటూరులో గ్రామీణ డాక్‌సేవక్ సమ్మేళనంలో సీఎం చంద్రబాబు



అమరావతి: 'ప్రపంచమంతా నిపుణులను పంపి అధ్యయనం చేయించి జీడీఎస్ వ్యవస్థను మెరుగ్గా తీర్చిదిద్దుతానని జ్యోతిరాదిత్య సింధియా చెప్పారు. ప్రతి జీడీఎస్‌కు ఎలక్ట్రిక్ సైకిల్ ఇస్తామన్నారు. ఏపీని మోడల్‌గా తీసుకుని ఆ ప్రాజెక్టును అమలుచేయాలని కోరుతున్నా. రాష్ట్రప్రభుత్వ సేవలను గ్రామీణ డాక్ సేవక్‌ల ద్వారానే ఇచ్చేలా కేంద్రమంత్రులిద్దరూ డ్రైవ్ చేయాలి' అని సీఎం కోరారు 'తపాలాశాఖ సేవలను ఎప్పటికీ మరువలేం. 150 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ వ్యవస్థ దేశానికి స్వాతంత్ర్యం రాక ముందునుంచీ పనిచేస్తోంది. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ సమరయోధుల మధ్య లేఖలు, పత్రికలు, మనియార్డర్లు చేరవేయడంలో తిరుగులేని పాత్ర పోషించింది. ఇప్పుడూ సరైన లక్ష్యాలు, మార్గనిర్దేశనం చేస్తే గ్రామీణ డాక్ సేవక్‌లు అద్భుతాలు చేయగలరు. ఆ దిశగా పనిచేస్తూ దేశంలో పటిష్ఠమైన లాజిస్టిక్ వ్యవస్థగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రప్రభుత్వ పౌరసేవలన్నీ జీడీఎస్ (గ్రామీణ డాక్ సేవక్)ల ద్వారా అందించేందుకు అనువైన అంశాలపై సమగ్ర అధ్యయనం చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా తపాలాశాఖతో తన అనుబంధాన్ని, దేశచరిత్రలో గ్రామీణ డాక్‌సేవక్‌ల భాగస్వామ్యాన్ని వివరించారు. 'మిమ్మల్ని చూస్తే నాకు పాతరోజులు గుర్తుకొస్తున్నాయి. మిగతా..2లో

## ట్రంప్ కొత్త సుంకాల అమలుపై సందిగ్ధత

15 శాతం టారిఫ్ లు విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్





ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పై ఇంకా సంతకం చేయని అమెరికా అధ్యక్షుడు

సుప్రీంకోర్టు తీర్పు ఎఫెక్ట్ తో రేపటి నుంచి ప్రతీకార సుంకాలు బంద్

# పెద్దల సభ కు ఎవరు..?

- } రాష్ట్ర కాంగ్రెస్‌లో రాజ్యసభపై చర్చ... అధిష్టానం కోటాలో సింఘ్వికి రెన్యువల్
- } మరో స్థానం కోసం తీవ్ర పోటీ... ఎస్టీ, బీసీ, రెడ్డి సామాజిక వర్గాలకు అవకాశం?
- } రేసులో లంబాడా నేత బెల్లయ్య నాయక్
- } బీసీ కోటాలో సీనియర్ నేత వీహెచ్‌కు చాన్స్... పరిశీలనలో మధుయాష్కీ పేరు
- } ఎమ్మెల్సీ పదవి వదులుకోవాల్సి వస్తే రాజ్యసభకు మహేశ్‌గౌడ్?
- } రెడ్డి వర్గానికి ఇవ్వాల్సి వస్తే పరిశీలనలో వేం నరేందర్‌రెడ్డి, కోదండరెడ్డి పేర్లు



హైదరాబాద్: ఈసారి రాష్ట్రం నుంచి పెద్దల సభ కు ఎవరు వెళ్తారన్న చర్చ ఇప్పుడు అధికార కాంగ్రెస్‌లో జోరుగా సాగుతోంది. ప్రస్తుతం రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అభిషేక్ మను సింఘ్వి (కాంగ్రెస్), కేఆర్ సురేశ్‌రెడ్డి (బీఆర్ఎస్)ల పదవీ కాలం ఏప్రిల్ 9తో ముగియనున్న నేపథ్యంలో వారి స్థానంలో ఏర్పడే ఖాళీల భర్తీ కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ ఇటీవల షెడ్యూల్ విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల 5లోపు నామినేషన్లు మిగతా..2లో



## మమతా బెనర్జీ నాయకత్వంతోనే ఇండియా కూటమికి మనుగడ



కాంగ్రెస్ బహిష్కృత నేత మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు

సారథ్యం దీదీకి అప్పగించాలని రాహుల్ గాంధీకి సూచన

ఎంపీ పదవి కోసమే అయ్యర్ తాపత్రయం అంటూ మండిపడ్డ బెంగాల్ కాంగ్రెస్ చీఫ్

## 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు



- ●ఏఐసీసీకి ఏటీఎంలా తెలంగాణను మార్చినట్లు సీఎం ఒప్పుకొన్నారు
- ●తెలంగాణ ఆత్మగౌరవాన్ని దిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారు
- ●ఈ రెండేళ్లలో అప్పుగా రూ.3 లక్షల కోట్లను తెచ్చింది
- ●రాష్ట్రంలో ఒక్క ఇటుకను కూడా పేర్చిన దాఖలాలు లేవు

హైదరాబాద్: ఏఐసీసీకి తెలంగాణను ఏటీఎంలా సీఎం రేవంత్‌రెడ్డి మార్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా ఈ విషయాన్ని చెబుతున్నామని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి స్వయంగా మిగతా..2లో

# శ్రీవారి లడ్డూ కల్తీపై పూర్తి వివరాలను నేడు అసెంబ్లీలో వెల్లడిస్తాం

## ఆధారాలు సహా అన్నీ బయటపెడతామని వెల్లడి

- ➤ శ్రీవారి లడ్డూ కల్తీకి సంబంధించిన వాస్తవాలను అసెంబ్లీ వేదికగా బయటపెడతామన్న నారా లోకేశ్
- ➤ రాజకీయలబ్ధి కోసం దేవుడిని రోడ్డు మీదకు తీసుకువస్తున్నారని మండిపాటు



తిరుపతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జరిగిన అపచారానికి సంబంధించి కీలక వాస్తవాలను అసెంబ్లీ వేదికగా బహిర్గతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. సోమవారం ప్రారంభమైన ఎనిమిదవ రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మిగతా..2లో

## రాజమండ్రి కల్తీ పాల ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్




- ●రాజమండ్రి కల్తీ పాల ఘటనపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ●ఈ ఘటనలో పలువురు మృతి, 13 మందికి పైగా అస్వస్థత
- ●బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం
- ●ల్యాబ్ రిపోర్టుల తర్వాత నిందితులపై కఠిన చర్యలని స్పష్టం

## రాజమండ్రి కల్తీ పాల ఘటనపై
# సీఎం చంద్రబాబు సీరియస్

అమరావతి: రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి పలువురు మృతి చెందడం, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆయన అధికారులను తీవ్రంగా ఆదేశించారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. రాజమండ్రిలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్, లాలాచెరువు ప్రాంతాల్లో కల్తీ పాలు సేవించడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురైదుగురు మరణించగా, 13 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో చాలామంది కిడ్నీలు పూర్తిగా పనిచేయకపోవడంతో (అనూరియా) బాధపడుతున్నట్లు వైద్యులు ప్రాథమికంగా గుర్తించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, పాలు సరఫరా చేసిన కొరుకొండ మండలానికి చెందిన గణేష్ అనే విక్రేతను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అధికారులు ప్రభావిత ప్రాంతాల్లోని సుమారు 106 కుటుంబాలపై సర్వే చేపట్టారు. 75 మంది నుంచి రక్త, మూత్ర నమూనాలతో పాటు, పాల శాంపిళ్లను సేకరించి పరీక్షల కోసం విశాఖపట్నం ల్యాబ్‌కు పంపారు. ఈ ల్యాబ్ నివేదికలు వచ్చిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ప్రభుత్వ వైఫల్యమే కారణం..
# కల్తీ పాల ఘటనపై జగన్ ఫైర్

మొదటి పేజి తరువాయి

మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఆయన, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆహార భద్రత అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని జగన్ ఆరోపించారు. ఈ దారుణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగాలని, అవసరమైతే నిపుణులైన వైద్య బృందాలను పంపాలని జగన్ కోరారు. ఆహార భద్రత తనిఖీలను కట్టుదిట్టం చేసి, పాల వంటి నిత్యావసరాలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని విజ్ఞప్తి చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నగరంలోని లాలా చెరువు, చౌడేశ్వరి నగర్ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా నలుగురు మరణించారు. మూత్రం రాకపోవడం (అనూరియా) లక్షణాలతో వీరు మృతి చెందగా, దీనికి కల్తీ పాలే కారణమని అనుమానిస్తున్నారు. ఆదివారం రాత్రి ఎస్. శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) మరణించారు. అంతకుముందు మరో ఇద్దరు చనిపోయారు. ఈ నెల 15 నుంచి సుమారు 14 మంది అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నారు. బాధితులంతా ఒకే పాల వ్యాపారి వద్ద పాలు కొనుగోలు చేయడంతో కల్తీ జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## డీజీపీ గారూ... అవి ఫేక్ న్యూస్ క్లిప్పింగ్స్

హైదరాబాద్: బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. "పోలీసుల అంతు చూసేదాకా వదలబోము" అంటూ తన పేరిట ఓ ఫేక్ వీడియో క్లిప్ సర్క్యులేట్ అవుతుండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో నిందితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ అండదండలు ఉన్నాయా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేస్తూ హరీశ్ రావు సోమవారం ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. "తెలంగాణ డీజీపీ గారూ, పోలీసులను, ప్రజలను రెచ్చగొట్టి, తప్పుదోవ పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా కొన్ని ఫేక్ న్యూస్ క్లిప్పులను ప్రచారంలోకి వదులుతున్నారు. ఇది నేరుగా సంస్థాగత విశ్వసనీయతపై చేస్తున్న దాడి. ఈ విషయంలో తెలంగాణ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకుంటారా? లేదంటే ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఇలాగే అడ్డుఅదుపు లేకుండా వదిలేస్తారా? ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి గారి కింద ఈ దుష్ప్రచారం చేస్తున్న వారికి రాజకీయ అండదండలు ఉన్నందువల్లే మీరు ఇలా ఎంపిక చేసుకుని మరీ మౌనంగా ఉంటున్నారా? పోలీసు శాఖ గురించి ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం" అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

## 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి
# రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు

హైదరాబాద్: ఏఐసీసీకి తెలంగాణను ఏటీఎంలా సీఎం రేవంత్‌రెడ్డి మార్చారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా ఈ విషయాన్ని చెబుతున్నామని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి స్వయంగా ఒప్పుకొన్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. 'రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్ఠానానికి రేవంత్‌రెడ్డి ధారపోస్తున్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారు. రైతులు, మహిళలు, యువత, విశ్రాంత ఉద్యోగులకు ఇచ్చిన 420 హామీల అమలుకు నిధులు లేవని సాకులు చెబుతున్నారు. రాష్ట్ర అభివృద్ధికి నిధులు లేవంటున్న ప్రభుత్వం.. ఈ రెండేళ్లలో అప్పుగా రూ.3 లక్షల కోట్లను తెచ్చింది. రాష్ట్రంలో ఒక్క ఇటుకను కూడా పేర్చిన దాఖలాలు లేవు. ప్రజల సొమ్మును ప్రజాప్రయోజనాలకు వాడకుండా పక్కదారి పట్టిస్తున్నారు. మూసీ సుందరీకరణ పేరిట పేదల ఇళ్లను, లగచర్ల గిరిజన భూములను, చివరకు హెచ్‌సీయూ విశ్వవిద్యాలయ భూములను కూడా వదలడం లేదు. హిల్ట్ పాలసీ పేరిట పరిశ్రమల భూములను లూటీ చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి తన పదవిని కాపాడుకోవడం, దిల్లీకి సంచులు మోయడమే ఏకైక ఎజెండాగా పెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## మమతా బెనర్జీ నాయకత్వంతోనే
# ఇండియా కూటమికి మనుగడ

ఢిల్లీ: ప్రతిపక్షాల 'ఇండియా' కూటమిపై కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేత మణిశంకర్ అయ్యర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమికి బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీయే అసలైన నాయకురాలని, ఆమె లేకపోతే కూటమి ఉనికే ఉండదని ఆయన పేర్కొన్నారు. నాయకత్వ బాధ్యతలను ప్రాంతీయ పార్టీలకు వదిలేయాలని ఆయన రాహుల్ గాంధీకి సూచించారు. గతంలో ప్రధాని మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు రాహుల్ గాంధీ మణిశంకర్ అయ్యర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆయన కేరళ సీఎం పినరయి విజయన్‌ను కూడా ప్రశంసించడంతో కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారారు.

అయ్యర్ ఏమన్నారంటే..

కోల్‌కతాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న అయ్యర్, విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. కూటమి నాయకత్వ బాధ్యతల్లో ప్రాంతీయ పార్టీల నేతలకు అవకాశం ఇవ్వాలని రాహుల్ గాంధీకి ఆయన హితవు పలికారు. ఈ కూటమికి మమతా బెనర్జీ వెన్నెముక వంటి వారు. ఆమె లేని 'ఇండియా' కూటమిని ఊహించలేమని వ్యాఖ్యానించారు. స్టాలిన్, మమతా దీదీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వి యాదవ్ వంటి నేతలు కూటమిని నడిపించే సామర్థ్యం ఉన్నవారని మణిశంకర్ అయ్యర్ అభిప్రాయపడ్డారు.

భగ్గుమన్న బెంగాల్ కాంగ్రెస్..

అయ్యర్ వ్యాఖ్యలపై పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుమన్ రాయ్ చౌదరి మాట్లాడుతూ.. అయ్యర్‌కు పార్టీ కార్యకలాపాలతో సంబంధం లేదని తేల్చిచెప్పారు. "మమతా బెనర్జీ తెర వెనుక బీజేపీకి సహకరిస్తున్నారని అయ్యర్‌కు తెలియదా? రాజ్యసభ సీటు కోసమే ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారేమో అని మాకు అనుమానంగా ఉంది" అని చౌదరి విమర్శించారు. కాగా, ప్రస్తుతం తమ దృష్టి అంతా బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఓడించడంపైనే ఉందని, అయ్యర్ వంటి సీనియర్ నేతల వ్యాఖ్యలపై ఇప్పుడు స్పందించలేమని టీఎంసీ నాయకుడు కునాల్ ఘోష్ పేర్కొన్నారు.

# ట్రంప్ కొత్త సుంకాల అమలుపై సందిగ్ధత
## 15 శాతం టారిఫ్ లు విధిస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్




అమరావతి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇతర దేశాల ఉత్పత్తులపై విధించిన వివాదాస్పద టారిఫ్ ల (సుంకాలు)కు బ్రేక్ పడింది. ట్రంప్ నిర్ణయాలు చట్టవిరుద్ధమని ఆ దేశ సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇవ్వడంతో నేటి నుంచి ఆ వసూళ్లను నిలిపివేస్తున్నట్లు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విభాగం అధికారికంగా ప్రకటించింది.

నేటి నుంచే నిలిపివేత..

'అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం' (ఐఈఈపీఏ) కింద ఇప్పటివరకు వసూలు చేస్తున్న టారిఫ్‌లను అమెరికా కాలమానం ప్రకారం ఫిబ్రవరి 24వ తేదీ అర్ధరాత్రి 12:01 గంటల నుంచి నిలిపివేస్తారు. ఈ పరిణామంతో భారత్ నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాలు 15 శాతానికి తగ్గే అవకాశం ఉంది. ఇది భారతీయ ఎగుమతిదారులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. ఇప్పటివరకు దిగుమతిదారులు చెల్లించిన వేల కోట్ల టారిఫ్ సొమ్మును తిరిగి చెల్లిస్తారా (రిఫండ్) లేదా అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

ట్రంప్ పంతం..

సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టిన ట్రంప్.. ఎలాగైనా 15 శాతం సుంకాలు అమలు చేస్తానని మళ్ళీ ప్రకటించారు. అయితే దీనికి సంబంధించిన అధికారిక 'ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్' ఇంకా వెలువడకపోవడంతో కొత్త టారిఫ్‌లు రేపటి నుంచి అమలవుతాయా లేదా అన్నది సందిగ్ధంలో పడింది.

# ఏపీ మోడల్‌గా ఉండాలి

మొదటి పేజి తరువాయి

'మిమ్మల్ని చూస్తే నాకు పాతరోజులు గుర్తుకొస్తున్నాయి. నేను చదువుకునే రోజుల్లో మేమంతా పోస్టుమ్యాన్‌పైనే ఆధారపడేవాళ్లం. ఉత్తరాలు పంపాలన్నా, ఫిర్యాదులు చేయాలన్నా పోస్టాఫీసుకు వెళ్లేవాళ్లం. ఏ వార్త అందాలన్నా, పార్సిల్ తేవాలన్నా పోస్టే ఆధారం. అలాంటి గ్రామీణ డాక్‌సేవక్‌ల సేవలు దేశచరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. స్టాన్‌ఫర్డ్, హార్వర్డ్ వర్సిటీల్లో చదివిన జ్యోతిరాదిత్య సింధియా కేంద్రమంత్రిగా ఉండడం గొప్ప విషయం. ఆయన కుటుంబంతో నాకు, తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్‌కు విడదీయరాని అనుబంధం ఉంది' అని పేర్కొన్నారు.

'దేశంలో 1.64 లక్షల పోస్టాఫీసుల్లో 3 లక్షల మంది గ్రామీణ డాక్‌సేవక్‌లు ఉన్నారు. మన రాష్ట్రంలో 9,100 పోస్టాఫీసుల్లో 17వేలకు పైగా జీడీఎస్‌లు ఉన్నారు. నేను పెట్టిన సూపర్-6 సూపర్‌హిట్ అవడానికి ప్రధాన కారణం మీరు. 33% డీబీటీ మీ ద్వారానే జరిగింది. బ్యాంకింగ్, బీమా సేవలు, డీబీటీ అనుసంధాన సేవలు, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు, పౌరసేవలు, ఈ-కామర్స్ లాజిస్టిక్ సేవలు.. ఇలా అనేకం మీద్వారా అందుతున్నాయి. జ్యోతిరాదిత్య సింధియా మీకో డ్రెస్‌కోడ్ డిజైన్ చేసి మీ గౌరవాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. డబ్బులే కాదు. గౌరవం కూడా ఉండాలి. జీడీఎస్‌లు జాతి కోసం, ప్రధాని మోదీ వికసిత భారత్ 2047 కోసం పనిచేస్తున్నారు. 11 ఏళ్లలో నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన మనం.. అందరం కలిసి పనిచేస్తే 2047కు తప్పకుండా మొదటిస్థానాన్ని అందుకుంటాం. యంత్రాలు, ఏఐ ఏది వచ్చినా మానవస్పర్శకు ప్రత్యామ్నాయం కాదు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ఏ పార్సిల్ వెళ్లాలన్నా మీరుండాల్సిందే. ఇంత గొప్ప వ్యవస్థకు ఒక విజన్ ఇచ్చి మార్గనిర్దేశం చేస్తే అద్భుతాలు చేయగలరు. వికసిత భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్‌కు వెన్నెముకగా మారగలరు' అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## శ్రీవారి లడ్డూ కల్తీపై పూర్తి వివరాలను
# నేడు అసెంబ్లీలో వెల్లడిస్తాం

గత ప్రభుత్వ హయాంలో కలియుగ దైవానికి జరిగిన మహాపచారంపై పూర్తి వివరాలను రేపు సభ ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో దోషులెవరో, కల్తీ నెయ్యి వినియోగం వెనుక ఉన్న వాస్తవాలేమిటో ఆధారాలతో బయటపెడతామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా తప్పించుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేల తీరుపై మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చట్టసభకు రావడం, ప్రజా సమస్యలపై చర్చించడం శాసనసభ్యులుగా వారి ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేశారు. "అసెంబ్లీకి రమ్మని ఎవరూ బొట్టుపెట్టి పిలవరు" అంటూ వైసీపీ నేతలకు చురకలంటించిన ఆయన... సభను బహిష్కరించడం ద్వారా ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం దేవుడిని సైతం రోడ్డు మీదకు తీసుకురావడం బాధాకరమని, దేవుడి ఫొటోలతో చట్టసభల ప్రాంగణంలో ర్యాలీలు చేయడం అత్యంత అభ్యంతరకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) ఇప్పటికే తన విచారణను పూర్తి చేసి నివేదికను అందజేసింది. అయితే తమ తప్పేమీ లేదని, ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని వైసీపీ నేతలు వాదిస్తున్న తరుణంలో... ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టబోయే నివేదికపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.

## అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే టార్గెట్ చేస్తున్నారు: విజయ్

: ప్రభుత్వాల అవినీతిని, అక్రమాలను ప్రశ్నిస్తూ.. వాటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నందుకే అందరూ తనను లక్ష్యంగా చేసుకుంటున్నారని టీవీకే చీఫ్ విజయ్ ఆరోపించారు. తమ పార్టీ నిర్వహించే బహిరంగ సభలకు కూడా డీఎంకే ప్రభుత్వం అనుమతి ఇవ్వట్లేదన్నారు. అందువల్లే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలను కలవలేకపోతున్నానని వెల్లడించారు. టీవీకే ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అనంతరం ప్రతి గ్రామాన్ని సందర్శిస్తానని హామీ ఇచ్చారు. ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా.. వెనక్కి తగ్గనని అవినీతిని ప్రశ్నిస్తూనే ఉంటానని అన్నారు. వేలూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో విజయ్ మాట్లాడుతూ..ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అవినీతి, నేరాలను అరికట్టడంలో స్టాలిన్ ప్రభుత్వం విఫలమయ్యిందని విజయ్ ఆరోపించారు. త్వరలో జరగనున్నవి ఎన్నికలు కాదని తమిళనాడు ప్రజలకు, అవినీతి ప్రభుత్వానికి మధ్య యుద్ధమని అన్నారు. ఈ యుద్ధంలో ప్రజలే విజయం సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో తనను ఎలాగైనా ఓడించాలనే ఆలోచనతో స్టాలిన్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు ఓటు వేస్తే భాజపాకు వేసినట్లేనని అన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో స్టాలిన్ ప్రభుత్వం భాజపాతో పొత్తు పెట్టుకోవాలని చూస్తుందని ఆరోపించారు. పరిస్థితులకు అనుగుణంగా మారిపోవడం ఆ పార్టీ నేతలకు అలవాటేనని దుయ్యబట్టారు.

## డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో
# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

దిల్లీ: లావాదేవీల్లో ఓటీపీలను ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పొద్దని, కాలాలకు అనుగుణంగా దుస్తులు, ఆహారంలో మార్పులు చేసుకున్నట్లే పాస్‌వర్డ్‌లను మార్చుకోవడం తప్పనిసరి అని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. డిజిటల్ మోసాలను అరికట్టే విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సైబర్ నేరాల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఓటీపీలనే కాదు.. ఆధార్ సంఖ్య, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దు. డిజిటల్ అరెస్టులు, ఆర్థిక మోసాల బారినపడి అనేకమంది తమ జీవితకాల సంపాదనను పోగొట్టుకుంటున్నారు. 'మీ ఖాతాదారును తెలుసుకో' (కేవైసీ) అనే నిబంధనను పూర్తి చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. బ్యాంకు శాఖలకు వెళ్లి, లేదా బ్యాంకు యాప్‌లలో, ఇతరత్రా అధికారిక వేదికల ద్వారానే దీనిని పూర్తిచేయాలి. పింఛన్, రాయితీ, బీమా సొమ్ము, యూపీఐ.. అన్నీ బ్యాంకు ఖాతాతో అనుసంధానమై ఉన్నాయి.

## తిరుమల అప్‌డేట్: 25 కంపార్ట్‌మెంట్లలో భక్తులు..

తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. సర్వదర్శనం కోసం భక్తులు 25 వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 15 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆదివారం మొత్తం 76,506 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 28,049 మంది తలనీలాలు సమర్పించుకోగా, హుండీ ద్వారా రికార్డు స్థాయిలో రూ. 4.20 కోట్ల ఆదాయం లభించింది. అంతకుముందు రోజు (శనివారం) 82,043 మంది భక్తులు దర్శనం చేసుకోగా, రూ. 3.74 కోట్ల ఆదాయం వచ్చిన విషయం తెలిసిందే. శనివారంతో పోలిస్తే భక్తుల సంఖ్య స్వల్పంగా తగ్గినా, హుండీ ఆదాయం పెరగడం గమనార్హం.

## బంగారం, వెండి దిగుమతులపై ఆందోళన లేదు

ముంబయి: దేశంలోకి బంగారం, వెండి దిగుమతులు ఆందోళనకర స్థాయిలో ఏమీ లేవని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వాటిని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర బ్యాంకులు పెద్ద మొత్తంలో పసిడి కొనుగోలు చేస్తుండడమే బంగారం ధరల పెరుగుదలకు కారణమని చెప్పారు. బంగారం దిగుమతులపై ఆందోళన చెందడం లేదని, కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగిన స్థాయిలోనే ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో కలిసి ఏర్పాటు చేసిన సంయుక్త విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. బ్యాంకులు తమ కోర్ బిజినెస్‌పై దృష్టి సారించాలని నిర్మలా సీతారామన్ సూచించారు. బీమా ఉత్పత్తులను మిస్ సెల్ చేయొద్దన్నారు. భారత్ వృద్ధి పథంలో పయనిస్తోందని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలన్నారు. పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా టారిఫ్‌ల అంశం ప్రస్తావనకు వచ్చింది.

## భోలేబాబా, వైష్ణవి వంటి సంస్థలు లబ్ధి పొందాయి

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వేదికగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ కల్తీ కేవలం సాంకేతిక లోపం వల్ల జరిగింది కాదని, గత ప్రభుత్వ హయాంలో నిబంధనలను ఉద్దేశపూర్వకంగా తుంగలో తొక్కడం వల్లే ఈ అపవిత్రత చోటుచేసుకుందని ఆయన విశ్లేషించారు. 2014 నుంచి పక్కాగా సాగుతున్న ఈ-టెండర్ల వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం 2020లో పూర్తిగా నీరుగార్చిందని మంత్రి ఆరోపించారు. నెయ్యి సేకరణలో అత్యంత కఠినంగా ఉండాల్సిన నిబంధనలను కేవలం ఐదు నెలల వ్యవధిలోనే సడలించడం వెనుక ఉన్న మర్మమేమిటని ఆయన ప్రశ్నించారు. ఆవు పాల ఉత్పత్తి ప్రమాణాలను తగ్గించారని ఆరోపించారు.గత ప్రభుత్వ నిర్ణయాలు భోలేబాబా, వైష్ణవి వంటి నిర్దిష్ట డెయిరీలకు భారీగా లబ్ధి చేకూర్చాయని ఆనం వివరించారు.

## సర్కారు ఉద్యోగులకు 'ఆరోగ్యం, బీమా'

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త. వారికి ఆరోగ్య భద్రత, జీవిత బీమా సదుపాయాన్ని కల్పిస్తూ ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రకటించింది. ఉద్యోగుల ప్రమాద బీమా పథకం కింద దేశంలో ఎక్కడా లేనివిధంగా 7.57 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రమాద బీమా వర్తించనుంది. ప్రమాదంలో మరణిస్తే రూ.1.25 కోట్లు, 60 ఏళ్ల వరకు సహజ మరణం పొందితే రూ.10 లక్షల ప్రయోజనం కలగనుంది. రాష్ట్ర ప్రభుత్వ, కార్పొరేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలో 5.19 లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులతోపాటు 2.38 లక్షల మంది పెన్షనర్లు రూపాయి కూడా ప్రీమియం చెల్లించకుండా లబ్ధిపొందనున్నారు.

# పెద్దల సభ కు ఎవరు..?



ఈ షెడ్యూల్ ప్రకారం వచ్చే నెల 5లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. అసెంబ్లీలో బలాబలాల ప్రకారం ఈ రెండు స్థానాలు ఈసారి కాంగ్రెస్ పార్టీకి వచ్చే అవకాశాలుండటంతో అధికార పార్టీ ఎవరిని రాజ్యసభకు పంపుతుందన్నది చర్చనీయాంశమవుతోంది. అయితే, ఈ రెండింటిలో ఒకటి అధిష్టానం కోటాకు వెళ్లనుంది. తెలంగాణకు సంబంధించిన కీలక కేసుల్లో న్యాయవాదిగా ఉన్న ఆ పార్టీ నేత సింఘ్వీని రాష్ట్రం నుంచి మరోమారు పెద్దల సభకు పంపే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇక, రెండో స్థానం కోసం తీవ్ర పోటీ నెలకొంది. రాష్ట్ర కాంగ్రెస్‌లోని పలువురు నేతలు ఎవరికి వారు రాజ్యసభ కోసం ప్రయత్నాలు చేసుకుంటుండగా, ఈసారి రెడ్డి, బీసీ, ఎస్టీ వర్గాల్లో ఒకరికి చాన్స్ ఉందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది.

ఎవరిని పంపుతారో?

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు దఫాలుగా ముగ్గురిని (రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్, అభిషేక్ సింఘ్వీ) రాజ్యసభకు పంపింది. ఈ జాబితాలో రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్, అభిషేక్ సింఘ్వీ ఉన్నారు. సింఘ్వీకి రెన్యువల్ కావడం దాదాపు ఖరారు కాగా, రెండో సభ్యుడిగా రాష్ట్రం నుంచి రెడ్డి, బీసీ లేదంటే ఎస్టీ వర్గాల నేతల పేర్లను పరిగణనలోకి తీసుకునే అవకాశాలున్నాయి. ముఖ్యంగా మంత్రివర్గంలో స్థానం లేని లంబాడా సామాజిక వర్గానికి ఈ సీటు కేటాయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో గణనీయ సంఖ్యలో ఓటర్లున్న లంబాడా సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం లేకపోవడం, ఇప్పటివరకు నల్లగొండ జిల్లాకు చెందిన శంకర్‌నాయక్‌ను మాత్రమే ఎమ్మెల్సీగా నియమించడం, కార్పొరేషన్ చైర్మన్ల విషయంలో పెద్దగా ప్రాధాన్యం కల్పించని నేపథ్యంలో ఈసారి బంజారా నాయకుడిని పెద్దల సభకు పంపే విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నట్టు సమాచారం.

ఈ కోటాలో తెలంగాణ ఉద్యమకారుడు, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ చైర్మన్, ప్రస్తుత ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తెలంగాణ ఉద్యమకారుడిగా ఆయనకు అటు బంజారా సామాజిక వర్గంలోనూ, ఇటు రాజకీయ వర్గాల్లోనూ గుర్తింపు కూడా ఉంది. సీఎం రేవంత్ ఆశీస్సులు కూడా ఆయనకున్నాయని, రాహుల్ కోటరీలో తనకున్న సంబంధాలతో ఈసారి తనకు అవకాశం ఇవ్వాలని బెల్లయ్య ఢిల్లీలో ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే సామాజికవర్గం నుంచి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ పేరు కూడా వినిపిస్తోంది.

రేసులో పలువురు

సామాజిక సమీకరణల్లో భాగంగా బీసీలకు మరో అవకాశం ఇచ్చే అంశాన్నీ కాంగ్రెస్ పరిశీలిస్తోంది. ఈ జాబితాలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, అధిష్ఠానంతో సన్నిహిత సంబంధాలున్న టీపీసీసీ ప్రచార కమిటీ మాజీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ పేర్లు వినిపిస్తున్నాయి. మరోవైపు దేశవ్యాప్తంగా సామాజిక న్యాయం అంశాన్ని ఎజెండాగా చేసుకుని వెళుతున్న కాంగ్రెస్... బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సముచిత ప్రాధాన్యం ఇస్తోందని, ఇప్పటికే పలు కీలక స్థానాల్లో ఆయా వర్గాల నేతలను నియమించిన నేపథ్యంలో ఈసారి రాజ్యసభకు అగ్రవర్ణాలకు చెందిన నాయకులను పంపుతారనే చర్చ కూడా జరుగుతోంది. ఇందులో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతల పేర్లు తెరపైకి వస్తున్నాయి. రేవంత్‌కు అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి పేరు ఈ జాబితాలో ప్రముఖంగా వినిపిస్తోంది. ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి కూడా ఇప్పటికే ఢిల్లీ పెద్దలను కలిసి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక, రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి కూడా తన సేవలకు గుర్తింపుగా పెద్దల సభకు పంపుతారని ఆశిస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గ రాజకీయ పరిణామాల్లో అసంతృప్తితో ఉన్న సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి పేరును కూడా పార్టీ పరిశీలిస్తున్నట్టు సమాచారం. వీరితో పాటు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ఉప రాష్ట్రపతిగా ఇండియా కూటమి నుంచి పోటీ చేసిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పేరు కూడా వినిపిస్తున్నా ఆయన రాజకీయ అడుగు వేస్తారా అన్నది తేలాల్సి ఉంది. అయితే, ఆయన్ను ఒప్పించేందుకు రేవంత్‌రెడ్డి యత్నిస్తున్నారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ఇక, మరో ట్విస్ట్ ఏమిటంటే.. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్ పేరు కూడా రాజ్యసభ రేసులో వినిపిస్తోంది. మంత్రిగా అజహరుద్దీన్ బాధ్యతలు స్వీకరించి నాలుగు నెలలు కావస్తోంది. మరో రెండు నెలల్లో ఆయన ఎమ్మెల్సీ లేదంటే ఎమ్మెల్యేగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. కానీ, ఆయనను ఎమ్మెల్సీగా నియమించే విషయం ఇప్పటివరకు ఎటూ తేలలేదు. ఈ నేపథ్యంలో అవసరమైతే మహేశ్‌గౌడ్‌ను రాజ్యసభకు పంపి, ఆయన స్థానంలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా అజహరుద్దీన్‌ను ఎంపిక చేసే అవకాశాలను కూడా పార్టీ పరిశీలిస్తున్నట్టు సమాచారం



# నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు

రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. ములుగు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టుపై జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. నీటి సమస్యలపై చౌకబారు ఆరోపణలు చేస్తూ ప్రజలకు సంబంధించిన అంశాలను రాజకీయం చేయవద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. అవసరమైతే తాము పొరుగు రాష్ట్రాలతో చర్చిస్తామని, కానీ తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేయబోమని అన్నారు. గోదావరి జలాల అంశంపై బడ్జెట్ సమావేశాల్లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేసీఆర్, హరీశ్ రావు తమ విలువైన సలహాలు ఇవ్వాలని సూచించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ వివాదాలు ఉండేవి కావని సీఎం చురకలంటించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసి, ఇతర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో కాళేశ్వరం నుంచి నీటిని లిఫ్ట్ చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. "కాళేశ్వరం వారి సొంత ఆస్తి కాదు. అది ప్రజల డబ్బు. దాన్ని వృథాగా పోనివ్వం. తిరిగి వినియోగంలోకి తెస్తాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే నిపుణుల కమిటీని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. నిధుల కొరత ఉన్నప్పటికీ, రెండేళ్లలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 6,000 కోట్ల నుంచి రూ. 18,500 కోట్లకు పెరిగిందన్నారు. భూసేకరణ కోసం జూన్ 2 లోగా రూ. 600 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. అన్ని ప్రాజెక్టుల భూసేకరణకు ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా పరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

భూ సేకరణకూ నిధుల కొరత

దేవాదుల ప్రాజెక్టును 2001లో నాటి ఉమ్మడి రాష్ట్ర సీఎం చంద్రబాబు మొదలు పెట్టారు. నాటి నుంచి నేటి వరకు పనులు కొనసాగుతూనే ఉన్నాయి. భూసేకరణకు నిధులు ఇవ్వడానికీ వెతుక్కునే పరిస్థితి వచ్చింది. రాష్ట్రంపై రూ.8.11 లక్షల కోట్లు అప్పుల భారం ఉంది. 70-80 శాతం పనులైన నిర్మాణాల పూర్తికీ నిధుల కొరత ఉంది. రాబోయే రెండేళ్లలో ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధితో, ప్రజలకు భరోసా ఇవ్వడానికి మంత్రులతో కలిసి ఇక్కడికి వచ్చి సమీక్షించాం. భూసేకరణ, నిర్మాణం, నిర్వహణకు అవసరమైన నిధులు సత్వరమే విడుదల చేస్తాం. 2001లో రూ.6 వేల కోట్లతో ప్రారంభమైన దేవాదుల అంచనాలు రూ.18,500 కోట్లకు పెంచితే తప్ప పూర్తికాదని అధికారులు చెబుతున్నారు. సవరించిన అంచనాలను మంత్రివర్గ సమావేశంలో ఆమోదింపచేసుకోవాలని ఆదేశిస్తున్నా.

అఖండ భూమి

బుధవారం 25-02-2026

## కేంద్ర పరికర గుర్తింపు నమోదు ద్వారా మొబైల్ చేదింపు యజమానికి అప్పగింత




**కుల్కచర్ల, ఫిబ్రవరి 20. అఖండ భూమి న్యూస్ :** కుల్కచర్ల గ్రామానికి చెందిన కటన్‌పల్లి మహిపాల్ తన మొబైల్ ఫోన్ తప్పిపోయినట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేంద్ర పరికర గుర్తింపు నమోదు విధానం ద్వారా చేదించి మొబైల్‌ను స్వాధీనం చేసుకుని యజమానికి అందజేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు సాంకేతిక ఆధారాలతో విచారణ చేపట్టి కేంద్ర పరికర గుర్తింపు నమోదు సహాయంతో మొబైల్‌ను గుర్తించారు. అనంతరం దానిని యజమాని మహిపాల్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ఉపనిరీక్షకుడు రమేష్ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్లు తప్పిపోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే బాధితులకు త్వరితగతిన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపనిరీక్షకుడు రమేష్‌తో పాటు పోలీసు సిబ్బంది రాఘవేంద్ర, సాయిరామ్ పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌పై ఉక్కుపాదం తల్లిదండ్రులకు గట్టిగా హెచ్చరికలు జరిమానాలతో కఠిన చర్యలు





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24. అఖండ భూమి న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా మైనర్ డ్రైవింగ్‌పై ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో మైనర్లు వాహనాలు నడుపుతున్న ఘటనలు వెలుగుచూశాయి. ఒక మైనర్ ఆటో రిక్షా నడుపుతుండగా, మరో ఆరు మంది మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. ఈ సందర్భంగా సంబంధిత మైనర్ల తల్లిదండ్రులను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలు, భవిష్యత్‌లో ఎదురయ్యే తీవ్రమైన అనర్థాలపై ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వివరించారు. చట్టాన్ని ఉల్లంఘించినందుకు ఒక్కొక్కరికి రూ.1500 చొప్పున జరిమానా విధించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు వాహనాలు నడపకుండా పర్యవేక్షించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పోలీసులు హెచ్చరించారు. మైనర్ డ్రైవింగ్‌పై ఇలాంటి ప్రత్యేక తనిఖీలు ఇకముందు కూడా నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములు వివరాల పై కలెక్టర్ , శ్వేత పత్రం విడుదల చెయ్యాలి

ఏబీవీపీ రాష్ట్రం నాయకుడు ప్రతినిధి వరుణ్..

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములు రక్షిస్తూ కబ్జా కారుల పై కట్టిన చర్యలు తీసుకోవాలని డిమాండ్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్);** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి నగర శాఖ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర నాయకులు చరణ్ మాట్లాడుతూ 1964 లో కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అందించిన 264 ఎకరాల 4 గుంటల భూమిని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు ఎన్ని ఎకరాలు కేటాయించారో సర్వే నంబర్లో తో సహా వాటి భూముల వివరాలను ప్రభుత్వ అధికారులు మీడియా సాక్షిగా ప్రజలకు తెలియజేయాలి అని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మీకు విన్నవిస్తుంది. అలాగే ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేరు పైన రిజిస్ట్రేషన్ అయిన భూమి వివరాలు మ్యాప్ తో సహా మొత్తం 264 ఎకరాల 4 గుంటల భూమి యొక్క పూర్తి వివరాలు మీరు మీడియా సాక్షిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2021 లొ చేపట్టిన కళాశాల భూముల సర్వే వివరాలను ప్రజా క్షేత్రంలో ఉంచాలని, అలాగే అక్రమంగా కళాశాల భూమిని కబ్జా చేసిన వారి పై కట్టిన చర్యలు తీసుకోవాలని, కబ్జాదారుల కోరల నుండి కళాశాల భూమిని కాపాడాలని ఎబివిపి డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సంజయ్ , కార్యకర్తలు పవన్,విష్ణు,చరణ్,రాకేష్,భారత్, సిద్ధు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం కప్ స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ లో భద్రాద్రి జిల్లా విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్





**కొత్తగూడెం, ఫిబ్రవరి 24(అఖండ భూమి న్యూస్ )** పవర్ లిఫ్టింగ్ జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి. సీఎం కప్ స్టేట్ లెవెల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణిలను జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మొత్తం 54 పతకాలు సాధించగా,అందులో 15 బంగారు పతకాలు,9 రజత పతకాలు,20 కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. ఇదేవిధంగా క్రీడాకారులు ఇంకా ఎన్నో పతకాలను తీసుకువచ్చి మన జిల్లాకు,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు,జిల్లా కలెక్టర్ మరియు స్పోర్ట్స్ ఆఫీస్ పరంధామ రెడ్డికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి,కోచ్ కావేటి రమేష్,సీనియర్ అసిస్టెంట్ తిరుమల రావు,మరియు జిల్లా క్రీడాకారిణులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాల దిగుబడి నీ పెంచేందుకు పశు వైద్య శిబిరాలు

మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్






**కోయిల్ కొండ ఫిబ్రవరి 24 . అఖండ భూమి న్యూస్ :** కోయిల్ కొండ మండలం తిరుమలంపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం అయిందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ తెలిపారు. ఈ శిబిరాన్ని గ్రామ ఉపసర్పంచ్ సాయిలు, మండల పశువైద్యాధికారి డాక్టర్ నరేష్ లు ప్రారంభించారు. కృత్రిమ గర్భధారణ చేసిన పశువులకు చూడి పరీక్షలు నిర్వహించారు. ఆవులకు, గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దూడలకు నట ల నివారణ మందులను తాపడం జరిగింది అని వైద్యులు తెలిపారు. అనంతరం మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో పశువులకు ప్రబలే వ్యాధుల గురించి రైతులకు వివరించారు. రైతులు తమ పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకొని పోషించాలని అన్నారు. ఎదకు వచ్చిన ఆవులకు, గేదెలకు సకాలంలో ఎదసూదులు వేసుకోవాలని సూచించారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అభంగం పట్టణం పశు వైద్య శాఖ లైవ్ స్టాక్ అధికారి జయప్రద, కొత్లాబాద్ పశువైద్యాధికారి హర్షవర్ధన్, గోపాలమిత్ర సూపర్వైజర్ విజయ్ కుమార్, గోపాల మిత్రులు అశోక్ గౌడ్, బి వెంకట్ నారాయణ, రామకృష్ణ, వెంకోజీ, రామకృష్ణ, రాములు, రైతులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల మండలంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

500 మీటర్ల పరిధిలో జిరాక్స్ దుకాణాలు

మూసివేత సెక్షన్ 144 అమలు



**కుల్కచర్ల . ఫిబ్రవరి 24. అఖండ భూమి న్యూస్ ;** మార్చి 2026లో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో కఠిన నియంత్రణలు అమలు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల చుట్టూ 500 మీటర్ల పరిధిలో ఉన్న అన్ని జిరాక్స్ దుకాణాలు పరీక్ష సమయాల్లో తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. నకిలీ చర్యలు, అవాంఛనీయ కార్యకలాపాలకు తావులేకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పరీక్షల కాలంలో కేంద్రాల వద్ద జతీూజ ూవవ్‌ఱశీఅ 144 అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. అనవసరంగా గుంపులుగా చేరడం, శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు పూర్తిగా నిషేధించబడ్డాయి. నియమావళిని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పరీక్షా కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావడం పూర్తిగా నిషేధించబడింది. విద్యార్థులు పరీక్షా షెడ్యూల్ ప్రకారం సమయానికి ముందుగానే హాజరు కావాలని, ఆలస్యంగా రావడం వల్ల కలిగే ఇబ్బందులను నివారించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన, ఆతురత లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. భయపడకుండా, నిశ్చింతగా పరీక్షలను ఎదుర్కొని మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పోలీసు శాఖకు సహకరించాలని కుల్కచర్ల పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ విజ్ఞప్తి చేశారు.

## ఖమ్మం జిల్లా గ్రామీణ పేదల సంఘంపై పోలీసు జులుం



**బెల్లంపల్లి ఫిబ్రవరి 24(అఖండ భూమి న్యూస్):** ఖమ్మం జిల్లా వెలుగుమాట్ల గ్రామం నందు గత 12 సంవత్సరాలుగా భూదాన్ భూముల నందు భూమిలేని నిరుపేదలు ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ భూదాన్ భూములకు సంబంధించి హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ అధికార పార్టీ యంత్రాంగం, మరియు మంత్రులు కోర్టు ఆర్డర్ ను ధిక్కరించి ఈరోజు ఉదయం పేదల ఇండ్లను కూల్చి వేయడానికి వేల మంది పోలీసులు బలగాలను రంగంలోనికి దింపి అక్కడ నివసించే వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ జెసిబి లతో పేదలు వేసుకున్న ఇళ్లను నేలమట్టం చేశారు. అక్కడ జరుగుతున్నటువంటి విషయాలను కవర్ చేయడానికి వెళుతున్న తొలి వెలుగు జర్నలిస్టులను వెళ్లకుండా అడ్డుకొవం అధికార పార్టీ నాయకుల నీతిమాలిన తనానికి నిదర్శనం. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో అధికారంలోనికి రాగానే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి పేదల ఇండ్లను కూల్చి వేయడానికి ఈరోజు కంకణం కట్టుకుంది. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మించి ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కు ఖమ్మం జిల్లా వినోబా గ్రామం నందు జరుగుతున్న సంఘటనలు నిదర్శనం. ఇప్పటికైనా కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేసి అక్కడ ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ(ఓ పీ డి ఆర్ ) డిమాండ్ చేస్తున్నది. లేనిపక్షంలో గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో జరగబోయే ఆందోళన కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని డిమాండ్ చేస్తుంది. అలాగే ఖమ్మం జిల్లా ఇనోవా గ్రామ ప్రజలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ(ఓ పీ డి ఆర్) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందనీ అంబాల మహేందర్ ఓపిడిఆర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకటన లో తెలిపారు.

## విజయ్ దేవరకొండ, రష్మిక మందన వివాహ విందుకి ఆహ్వానించిన హీరో ఆనంద్ దేవరకొండ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్);** మార్చ్ నాలుగో తేదీన జరిగే ప్రముఖ హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన వివాహ విందుకి హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ కి మంగళవారం ఆహ్వానించారు. షబ్బీర్ అలీ స్వగృహం కు వచ్చిన హీరో ఆనంద్ దేవరకొండను ఇంట్లోకి ఆహ్వానించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తేనీటి విందులో పాల్గొని వివాహ విందుకు షబ్బీర్ అలీ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## కామారెడ్డి జిల్లా డిఎంహెచ్వో గా రవీందర్ గౌడ్ బాధ్యతలు స్వీకరణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా డిఎంహెచ్వో గా రవీందర్ గౌడ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బాధితులు స్వీకరించిన అనంతరం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు.

## అంబారీపేట సర్పంచ్ పరుట్ల కవిత అనిల్ రేణుక , జమదగ్నిల కళ్యాణం కు పట్టు వస్త్రాలు పుస్తే మట్టెలు అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 24 !(అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ. మండలంలోని అంబారిపేట్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయం 6 వ వార్షికోత్సవం సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు రంగోలి మైసా గౌడ్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ , జమదగ్నియుల కళ్యాణం ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబరీపేట సర్పంచ్ ఆరుట్ల కవిత అనిల్ అమ్మవారికి పట్టు వస్త్రాలు, పుస్తే మట్టెలు అందజేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గౌడ సంఘం సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేసి, మహిళలతో మొక్కులు తీర్చుకున్నారు. 24వ తేదీ మంగళవారం రోజున రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణం వేడుకలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం రోజున తిరుగు బోనాలు విందు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగోలి సత్య గౌడ్, గౌడ సంఘం సభ్యులు రంగోలు శ్రీనివాస్ గౌడ్, మైసా గౌడ్, లింగా గౌడ్, ఈశ్వర్ గౌడ్, తదితరులు , గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గాలి సుబ్బరాయుడు 10వ వర్ధంతి వేడుకలు



**త్రిపురాంతకం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** సుబ్బరాయుడు ఆశయ సాధన కోసం పునర్ అంకితం అవుదాం గాలి సుబ్బరాయుడు 10వ వర్ధంతి కార్యక్రమాన్ని త్రిపురాంతక సిపిఐ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేవీ కృష్ణ గౌడ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై సుబ్బరాయుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుబ్బరాయుడు విద్యార్థి దశ నుంచి అంకితభావం కలిగి పేదల పట్ల విశ్వాసం కలిగిన వాడిని వృత్తి చేస్తూ కీలకంగా పని చేశారని పూల సుబ్బయ్య రావులపల్లి చెంచయ్య వారితో కలిసి తిరిగిన అనుభవం ఉందని అనేక పోరాటాలలో పాల్గొన్నారు గాలి సుబ్బరాయుడు సహకార సొసైటీ డైరెక్టర్గా మంచి మెజారిటీతో గెలుపొందారని ఎర్రగొండపాలెం ఏరియా కార్యదర్శిగా త్రిపురాంతకం మండల రెండు దపాలు పనిచేశారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం లో రైతాంగ సమస్యల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని వారు లేకపోయినా వారు ఏ హాస్య సాధన కోసం పనిచేశారు గాలి సుబ్బరాయుడు ఆశయ సాధన కోసం అనారంకితమై ఈ కార్యక్రమానికి సిపిఐ ఎర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత వహించారు వారి సతీమణి గాలి లక్ష్మీరాజ్యం త్రిపురాంతకం పట్టణ కార్యదర్శి ఎస్కే కాసిం ఎన్ఎస్పి శాఖ కార్యదర్శి సి పవన్ కుమార్ గురవయ్య ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి కార్యకర్త అంకారావుని పరామర్శించిన జిల్లా ప్రధాన కార్యదర్శి జే.వి నారాయణ



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గం లోని త్రిపురాంతకం మండలంలో ఇటీవల ఓ భూ వివాదములో సోషల్ మీడియాలో హల్చలై పురుగుల మందు తాగి వినుకొండ హాస్పటల్లో చికిత్స పొందుతున్న బిజెపి కార్యకర్త పంపనాటి అంకారావుని పరామర్శించి మనోధైర్యం చెప్పి బిజెపి పార్టీ నీకు అన్ని విధాలుగా అండగావుంటుంది ఏమి అధైర్యపడొద్దు అని ధైర్యం చెప్పిన ప్రకాశం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి జే.వి నారాయణ అనంతరం త్రిపురాంతకంలో ప్రకాశం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కొండ్రు పిచ్చయ్యతో భేటీ అయ్యి ప్రకాశం జిల్లా ముఖ్య విషయాలు చర్చించారు.

## పునర్విక‌కు పునర్జన్మ.. కార్యక్రమం



**గోకవరం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** పునర్వికకు పునర్జన్మ ఇచ్చే కార్యక్రమంలో భాగంగా గోకవరం ఎక్స్ జడ్పిటిసి పాలూరి బోసు బాబు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గు నీ పే భరత్ మరియు యువత కలిసి వారి ఆధ్వర్యంలో చందా వసూలు కార్యక్రమం చేశారు.. నిన్నటి రోజున గోకవరంలో 2600 రూపాయలు చందా రూపంలో వసూలు చేసి సదురు గోకవరం మండలం ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఇచ్చిన ఆర్థిక సహాయంతో మొత్తం 30 వేల రూపాయలు ఈరోజు గోకవరం తాసిల్దార్ రామకృష్ణ చేతుల మీదగా పునర్విక కు చేరేలా అప్పగించడం అయినదని పాలూరి బోసుబాబు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గునిపేభరత్ అన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆదర్శం గా తీసుకుని తుమ్మలల్లి రమేష్ డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహణ

తుమ్మలపల్లి రమేష్ సొంత ఖర్చులతో గత రెండు సంవత్సరాల నుండి నిర్విరామంగా నిర్వహణ





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ జనసేన నాయకులతో కలిసి హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఆదర్శం గా తీసుకుని డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేరుతో నిరుపేద ప్రజలకు భోజనాన్ని అందించే కార్యక్రమం గత రెండు సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నాను అని, పేదవాడి ఆకలి తీర్చడం లో ఉన్న సంతృప్తి ఏ పని లో లేదు అని తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతుపవన్ కళ్యాణ్ గారిని స్పూర్తి గా తీసుకుని మా నాయకులు తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాదారపు వీరబాబు, కురుమళ్ళ నాగేశ్వరరావు, పాబోలు స్వామి, డ్రిల్ మాస్టర్, గంధం శ్రీనివాస్, సత్తి సోమరాజు, ఎర్రమల రాజు, ముత్యాల వెంకటరాజు, మండపాక పాపన్న దొర, ఎర్ర సాయి, రామకుర్తి శ్రీమన్నారాయణ, అడబాల వీరబాబు, యానాలా నాగేశ్వరావు, మెడిబోయిన బాబురావు, మేడిశెట్టి గోవిందు, వీర మహిళలు హై స్కూల్ చైర్మన్ ఎ. పద్మావతి, వంటేటి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ పరమైన డిమాండ్లను పరిష్కరించాలి




రెండవ రోజు కొనసాగిన అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు.

**జి.మడుగుల జి.మాడుగుల ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** అంగన్వాడిల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని అంగన్వాడిల యూనియన్ మండల అధ్యక్షురాలు మొదకొండమ్మ డిమాండ్ చేశారు. జి.మాడుగులలో అంగన్వాడి కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష రెండవ రోజుకు చేరుకుంది. అంగన్వాడీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 1810 మినీ వర్కర్లను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా మార్చాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని పలు డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, సింహాచలం, వరలక్ష్మి, సత్యవతి, చంద్రమణి, రమ, వరాహాలమ్మ, సింహాచలం, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీఘాకోళ్ళపు వారి వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిర్ల, డాక్టర్ చల్లా



**ఆలమూరు, ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** ఏపిఐఐసి మాజీ చైర్మన్,వైయస్సార్సీపీ సీనియర్ నేత శ్రీఘాకోళ్ళపు శివరామ సుబ్రహ్మణ్యం,మీనాక్షి దంపతుల కుమారుడు యశ్వంత్ -యజ్ఞిత నూతన వధూవరుల వివాహ రిసెప్షన్ సోమవారం రాత్రి రాజమండ్రి లో అత్యంత ఘనంగాను, వైభవంగా జరిగింది.ఈ వివాహ రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను దీవించి ఆశీర్వదించిన వైయస్సార్ సిపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, రావులపాలెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ ప్రెసిడెంట్ కర్రి నాగిరెడ్డి.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి డేవిడ్, ముదునూరి వెంకటేశ్వరరావు, మార్గని గంగాధర్ రావు,ఆలమూరు మండల వైసిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, వైసిపి నాయకులు తోరాటి రాంబాబు,నెల్లి రాజు,మోదుకూరు సర్పంచ్ పెంటపాటి వెంకన్న,వాసంశెట్టి సాయిబాబు,ఆలమూరు పంచాయితీ బోర్డు మెంబర్లు ఎలుగుబంటి బూరయ్య,ఎరుకొండ గణేష్,లంకె వెంకటరెడ్డి,శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మెన్ శ్రీపతి వీర్రాజు, ప్రముఖ వ్యాపారవేత్త వెత్సా శ్రీనివాస్,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బైకుకు లారీ ఢీకొని ఒకరి మృతి

-ఒకరికి తీవ్ర గాయాలు పరిస్థితి విషమం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, సోమవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో అంకాపూర్ శివారు నరసింహస్వామి ఆలయం వద్ద కోమన్ పల్లి గ్రామానికి చెందిన బండారి గంగాధర్ భార్య దేవికతో కలిసి నిజామాబాద్ నుండి ఆర్మూర్ కు బైక్ టీఎస్ 18 జే 2520 పై వస్తుండగా లారీ డ్రైవర్ అతివేగంగా మజాగ్రత్తగా నడుపుతూ వెనుక నుండి బైక్ ను టక్కరివ్వగా గంగాధర్ లారీ టైర్ కింద పడడంతో లారీ అతని తలపై నుండి వెళ్లగా తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య దేవిక తీవ్ర గాయాలు కాగా ఆర్మూర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించినట్లు ఆమె పరిస్థితి విషమంగా ఉందని, బాధిత బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ గౌడ్ మంగళవారం తెలిపారు.

# రూ 500 సంభావన కోసం అర్చకుల మధ్య ఘర్షణ..! వీరేష్ అనే పూజారిపై దాడి..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో అర్చకుల మధ్య జరిగిన ఘర్షణ స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో పూజారిగా పనిచేస్తున్న వీరేష్‌పై,పట్టణంలోని శ్రీ సూర్యనారాయణ దేవాలయానికి చెందిన అర్చకులు కేవలం రూ 500 సంభావన కోసం తనపై దాడి చేసినట్లు ఆయన ఆరోపించారు.మంగళవారం జరిగిన ఈ ఘటనలో,తనపై మాటల దాడితో పాటు శారీరకంగా కూడా దాడి చేసినట్లు బాధిత పూజారి వీరేష్ తెలిపారు.చిన్న మొత్తానికి ఇలా దేవాలయంలోనే అర్చకులు మధ్య గొడవ పడడం చాలా బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది మంచి సంస్కృతి కాదు అని స్థానికులు అనుకుంటున్నారు.ఈ ఘటనపై శ్రీ చౌడేశ్వరి దేవాలయం అధ్యక్షుడు వీరనాల్ల.ప్రసాద్ తీవ్రంగా స్పందించారు.దేవాలయం పవిత్రతను కాపాడాల్సిన అర్చకులే ఇలా గొడవలకు దిగడం చాలా దురదృష్టకరమన్నారు.భక్తుల యొక్క మనోభావాలను దెబ్బతీయడం మంచిది కాదు అని అన్నారు.దాడికి పాల్పడిన వారిపై సంబంధిత అధికారులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది.సంఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ప్రోటోకాల్ పాటించని ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ, జెఈలపై చర్యలు తీసుకోవాలి

కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ డిమాండ్



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** అధికారుల చుట్టూ తిరిగి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడంతో ప్రభుత్వము స్పందించి నాలుగు కోట్ల 50 లక్షలు నిధులు మంజూరు చేస్తే ప్రోటోకాల్ పాటించకుండా ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు పనులను ప్రారంభించడం శోచనీయమని ఎంపీపీ బడుగు రమేష్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు వివరాలు ఇలా ఉన్నాయి మండలంలో మంప పంచాయతీ గొడుగులమ్మ బంధ గ్రామానికి రహదారి సౌకర్యం లేక గిరిజనులు గోలుమూతలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పూర్వపు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రస్తుత కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టికి వారి సమస్యను పలుమార్లు తీసుకువెళ్లడంతో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు కానీ స్థానిక పంచాయతీ సర్పంచ్ కానీ ఎంపీపీ వార్డు మెంబర్లు ఎటువంటి సమాచారం అందివ్వకుండా ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ జె ఈ కుమ్మక్కై పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేయకుండా పనులు ప్రారంభించడం ఇది ఎక్కడ సాంప్రదాయమని ఆయన ప్రశ్నించారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఇలాంటి పరిణామాలు ఎక్కడ చోటు చేసుకోలేదని కానీ ఈ ప్రభుత్వంలో ప్రోటోకాల్ అనేది పూర్తిగా అధికారులు విస్మరించారని విమర్శించారు. ప్రోటోకాల్ పాటించని ట్రైబల్ వెల్ఫేర్ డిఈ, జేఈఈలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బడుగు రమేష్ డిమాండ్ చేశారు అలాగే ఇకపై జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించి పనులను ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు

# తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఐటీడీఏ, ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్

విద్యార్థుల సమస్యల పరిష్కారంలో టీఎస్ఎస్ఏ కీలక పాత్ర పోషించాలి పీవో





**భద్రాచలం, ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (టీఎస్ఎస్ఏ) క్యాలెండర్‌ను ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు,టీఎస్-ఎస్ఏ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీవో బి. రాహుల్ మాట్లాడుతూ…టీఎస్ఎస్ఏ నిర్వహిస్తున్న కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు.విద్యార్థుల సమస్యలను నిరంతరం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి,వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న సంఘంగా టీఎస్ఎస్ఏ నిలుస్తోందని ప్రశంసించారు.విద్యార్థుల అభ్యున్నతికి సంఘం ఎప్పుడూ అందుబాటులో ఉండాలని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థుల సంక్షేమానికి పని చేయాలని సూచించారు.అనంతరం టీఎస్ఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం ఆధ్వర్యంలో సంఘం నాయకులు పీవో బి.రాహుల్‌కు శాలువాతో సన్మానం చేశారు.ఐటీడీఏ కార్యాలయంలో హార్టికల్చర్,ఇంజనీరింగ్ విభాగం అధికారులతో క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి వి.ఉదయ్ ,కార్యనిర్వహణాధికారి మధుకర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ అశోక్, మారుతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాంతారావు,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం,టీఎస్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు బుయ్యన వీరబాబు, జిల్లా కార్యదర్శి వరద సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సర్వేలో పాల్గొన్న : డిసిసి పున్న కైలాష్ నేత...!





**ప్రతినిధి కురుపాటి గణేష్ వికారాబాద్/నల్లగొండ ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా, నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు..వికారాబాద్ మండలం ఎర్రబెల్లి గ్రామంలో నిర్వహించిన ఫీల్డ్ విజిట్‌లో భాగంగా ఆయన సామాజిక సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో మమేకమై, వారి సామాజిక మరియు ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అనే అంశంపై ప్రజలతో చర్చించారు,పార్టీ బలోపేతమే ధ్యేయంగా నిర్వహిస్తున్న 'సంఘటన్ శ్రీజన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల్లో ఆయన పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, కార్యకర్తలకు దిశానిర్దేశం మరియు రాబోయే ఎన్నికల కార్యాచరణపై ఈ శిక్షణలో కీలక చర్చలు జరిపారు,పున్న కైలాష్ నేత మాటల్లో…"ప్రజల చెంతకు వెళ్లి వారి కష్టసుఖాలను తెలుసుకోవడమే కాంగ్రెస్ పార్టీ సంప్రదాయం. ఎర్రబెల్లి గ్రామ పర్యటనలో ప్రజల నుండి విశేష స్పందన లభించింది. పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసేందుకు 'సంఘటన్ శ్రీజన్ అభియాన్' ఎంతగానో దోహదపడుతుంది."ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు, జిల్లా డిసిసి అధ్యక్షులు,కార్యకర్తలు మరియు సర్వే బృంద సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఆర్మూర్ కు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి రాక



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి: 24 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి బుధవారం ఆర్మూర్ కు వస్తున్నట్లు ఎమ్మెల్యే వర్గాలు తెలిపాయి. పలు వివాహాల్లో హాజరవుతారని సాయంత్రం అంకాపూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలిపాయి.

# యూరియా యాప్‌పై ఆకస్మిక తనిఖీ ఎలాంటి కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ స్పష్టం





**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలో యూరియా సరఫరాపై జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల పరిధిలోని ఎంఎస్ రాటి ఎరువుల దుకాణాన్ని సందర్శించి యూరియా పంపిణీ యాప్ ద్వారా రైతులకు ఎలాంటి విధానంలో సరఫరా జరుగుతోందో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణంలో నమోదులు, నిల్వలు, యాప్ ద్వారా బుకింగ్ వివరాలను సవివరంగా తనిఖీ చేశారు. అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు యాప్ ద్వారా యూరియా కొనుగోలు ప్రక్రియ సులభంగా మారిందని తెలిపారు. గతంలో పనులు మానుకొని గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వచ్చేదని, ఇప్పుడు అలాంటి ఇబ్బందులు లేకుండా ఎక్కడ నుంచైనా ముందుగా బుక్ చేసుకుని సకాలంలో ఎరువులు పొందగలుగుతున్నామని చెప్పారు. వచ్చే సీజన్లలో కూడా ఇదే విధంగా యాప్ ద్వారా సరఫరా కొనసాగించాలని వారు కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో 14,857 సంచుల యూరియా సరఫరాకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 82,670 మంది రైతులు 3,09,670 సంచులను బుక్ చేసుకోగా, వాటిలో 3,07,550 సంచులను ఇప్పటికే రైతులకు అందజేసినట్లు వివరించారు. కౌలు రైతులు, అటవీ హక్కుల రైతులు కూడా యాప్ ద్వారా యూరియా పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పారదర్శకంగా యాప్ ద్వారా సరఫరా జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.రాంపాల్, మహబూబ్‌నగర్ అర్బన్ వ్యవసాయ అధికారి పి.శ్రీనివాసులు, ఎంఎస్ రాటి ఎరువుల దుకాణ యజమాని, రైతులు పాల్గొన్నారు.

# దేవులపల్లి కృష్ణశాస్త్రి సాహిత్య సేవలు నేటి యువ కవులకు ఆదర్శం



**త్రిపురాంతకం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండంలోని స్థానిక శాఖా గ్రంధాలయంలో మంగళవారం తెలుగు కవి దేవులపల్లి కృష్ణశాస్త్రి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి గ్రంథపాలకుడు జి. రామాంజి నాయక్, సాహితీవేత్త, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భావ కవితా రంగంలో కృష్ణ శాస్త్రి ఒక ముఖ్య అధ్యాయశీ. ఆయన రేడియాలో లలితగీతాలు, నాటికలు, సినిమాల్లో పాటలు రాయటం ద్వారా ప్రఖ్యాతి పొందారని, చిన్నవయస్సు నుండే రచనలు ప్రారంభించరాని, ఆయన రాసిన కృష్ణపక్షం కవితా ప్రస్థానంలోనూ, తెలుగు సాహితీ చరిత్రలోనూ ఒక ముఖ్య ఘట్టం.ఒకసారి ఆయన విజయవాడ నుండి బళ్ళారికి రైలులో వెళ్తుండగా చుట్టూ ఉన్న పొలాల సౌందర్యానికి, రైలు లయకు పరవశించి ఆకులో ఆకునై, పూవులో పూవునై అని పలవరించారంట. అది తెలుగు భావ కవితా యుగంలో ఒక ముఖ్య క్షణమని, ఆయన సాహిత్య సేవలు గుర్తించి ప్రభుత్వం కళాప్రపూర్ణ, సాహిత్య అకాడమీ అవార్డు, 1976లో పద్మ భూషణ్ బిరుదులతో ఘనంగా సత్కరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐసీయూలో చికిత్స పొందుతున్న బిజెపి కార్యకర్తకు

చరవాణిలో ధైర్యం చెప్పిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్



**త్రిపురాంతకం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకానికి చెందిన బీజేపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం చేయడం దురదృష్టకరం.. ఈ విషయం తెలిసిన వెంటనే, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ. పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని ఐసీయూలో చికిత్స పొందుతున్న కార్యకర్తను పరామర్శించడం జరిగింది. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ. పీవీఎన్ మాధవ్ స్వయంగా ఫోన్ ద్వారా కార్యకర్తతో మాట్లాడి, ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, పార్టీ తరపున అన్ని రకాలుగా పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ కార్యకర్తల సంక్షేమం మా ప్రాధాన్యత అని, ఈ క్లిష్ట సమయంలో పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది.

# ప్రజల మన్నలు, అధికారుల ప్రశంసలు పొందుతున్న న్యూస్ వన్ విలేకరి గంటా మధు ని సత్కరించిన ఎస్సై నరేష్



**ఆలమూరు, ఫిబ్రవరి 24(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంటా మధు ని సత్కరించిన ఎస్సై నరేష్. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజల మన్ననలు అధికారుల ప్రశంసలు పొందుతూ తనకంటూ గుర్తింపును తెచ్చుకొని అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తేవడంలో మంచి గుర్తింపు పొందారని, అంతే కాకుండా కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా మధు ఎన్నిక కావడం అభినందనీయమనని,దుశ్శాలువా కప్పి ఎస్సై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంటా మధు తో పాటు జెడ్డా ప్రభాత్,చాపల రాము,గుండపు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# ఈ నెల 27, 28 న పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాజ విశ్వేశ్వర రాజు పర్యటన

మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు బిడిజన అప్పారావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 27 28 తేదీల్లో కొయ్యూరు మండలం మారుమూల పంచాయతీలు యూ. జీడిపాలెం మఠం భీమవరం లో వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షుడు పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వర రాజు పర్యటించనున్నట్లు మండల వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు బిడిచిన అప్పారావు తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో అప్పారావు మాట్లాడుతూ మండలంలో ఉన్న వైఎస్ఆర్సిపి సర్పంచులు ఎంపీటీసీలు నామినేటెడ్ పదవులు అలంకరించిన నాయకులు వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు పార్టీ సీనియర్ నాయకులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ రెండు రోజుల్లో ఆయా పంచాయితీలో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి అధికారులు దృష్టికి తీసుకువెళ్లే పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహణ



శాస్త్ర ఉపాధ్యాయులకు ఒకరోజు విజ్ఞాన సదస్సు -- ప్రతిభావంతులకు బహుమతులు

**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ పట్టణంలోని ఏఎస్ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పిల్లలమర్రి జిల్లా విజ్ఞాన వేదిక సంయుక్తంగా ఒకరోజు విజ్ఞాన సదస్సును ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల భౌతిక శాస్త్ర, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తలుగా జాతీయ పోషకాహార పరిశోధనా సంస్థకు చెందిన సుబ్బారావు, మల్లికార్జున్, పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజశేఖర్ హాజరై శాస్త్ర విజ్ఞానం ప్రాముఖ్యతపై ప్రసంగించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ముఖ్యమని వారు పేర్కొన్నారు. పరిశోధనాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.అదేవిధంగా భౌతిక శాస్త్ర వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షను నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందజేశారు. విజేతలను సభికులు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ప్రవీణ్ కుమార్, అదనపు వైద్యాధికారి దుంకుడు శ్రీనివాసు, ముఖ్య వైద్యాధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా క్రీడాధికారి షంషీర్, కౌకుంట్ల మండల విద్యాధికారి మంజులత, పిల్లలమర్రి జిల్లా విజ్ఞాన వేదిక అధ్యక్షులు పద్మావతి, ప్రధాన కార్యదర్శి రాములు, భౌతిక శాస్త్ర వేదిక అధ్యక్షులు ఆనంద్, జీవ శాస్త్ర వేదిక అధ్యక్షులు నర్సింలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. శరత్ కృష్ణ, సాయిబాబా, శ్రీహరి, రేవతి, అరుణమ్మతో పాటు జిల్లాలోని పాఠశాలల శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యార్థులు విశేషంగా హాజరయ్యారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రాసక్తిని పెంపొందించడంలో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు..

# బ్యాంక్ అభివృద్ధి లక్ష్యాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 24. అఖండ భూమి న్యూస్ :** జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అభివృద్ధి ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను సమయానికి సాధించాలని జిల్లా కలెక్టర్, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మహబూబ్‌నగర్ పర్సన్ ఇన్‌చార్జ్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం మహబూబ్‌నగర్‌లోని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాంకుల సమీక్ష కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పర్సన్ ఇన్‌చార్జి, కమిటీ సభ్యులతో కలిసి బ్యాంక్ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలోని ముఖ్య అంశాలను సమగ్రంగా పరిశీలించారు. స్వయం సహాయక సంఘాలను మరింతగా బ్యాంకింగ్ సేవలకు అనుసంధానం చేయాలని, గ్రామీణ స్థాయిలో ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి ప్రణాళికలో పేర్కొన్న లక్ష్యాలను సాధించే దిశగా శాఖలవారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు. అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా సహకార అధికారి కార్యాలయం పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నెలవారీ సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. అసమతుల్యతలను గుర్తించి వెంటనే సరిచేసే చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించి, సహకార రంగాన్ని బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి (ఇన్‌చార్జ్) కె. రవికాంత్ రెడ్డి, జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్, నోడల్ అధికారి ఎం. నిర్మల దేవి, ఉప ప్రధాన నిర్వహణాధికారి, జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ ప్రతినిధి పి. మనోహర్ రెడ్డి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ అల్ ఇండియా యూనివర్సిటీ నేషనల్స్ చెస్ పోటీలకు ఎంపికైన అల్లీపూర్ గ్రామ క్రీడాకారుడు డి.నవీన్



**చిన్న చింతకుంట ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల ఫిబ్రవరి 23వ తేదిన మహబూబ్ నగర్ జిల్లా, పాలమూరు యూనివర్సిటీ లో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ చెస్ ఎంపికలు నిర్వహించిన సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం అల్లీపురం గ్రామానికి చెందిన డి. నవీన్ తండ్రి బాలస్వామి అను విద్యార్థి నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లోని హోసిని బి పి ఈ డి కాలేజ్ లొ ఫస్ట్ ఇయర్ చదువుతూ చెస్ పోటీలలో పాల్గొని వరుసగా ( 5/4 ) రౌండ్స్ గెలుపొంది, వచ్చే నెల మార్చి 02 నుండి 06 వ తేదీ వరకు తమిళనాడు రాష్ట్రంలోని, తిరుచిరపల్లి, భారతీదాసన్ యూనివర్సిటీ లో జరగబోయే సౌత్ జోన్ అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ నేషనల్స్ చెస్ పోటీలకు పాలమూరు విశ్వ విద్యాలయం తరుపున పాల్గొనను న్నట్లు పాలమూరు యూనివర్సిటీ పి డి శ్రీనివాసులు తెలుపడం జరిగింది. మహబూబ్నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం అల్లిపూర్ గ్రామం పేరు నిలబెట్టినందుకు గ్రామస్తులు నవీన్ కు సంబంధిత అధికారులకు హర్షం వ్యక్తం చేశారు.

## జడ్చర్ల వృద్ధాశ్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి పర్యటన

వృద్ధుల సమస్యలపై నేరుగా విచారణ -- హక్కుల పరిరక్షణకు భరోసా





**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని వృద్ధాశ్రమాన్ని మంగళవారం జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి శ్రీమతి డి. ఇందిరా సందర్శించారు. రాష్ట్ర న్యాయ సేవా సంస్థ మార్గదర్శకాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఈ పర్యటన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధుల ఆరోగ్య స్థితి, నివాస గదుల పరిశుభ్రత, ఆహార వసతి, ఔషధ సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. వృద్ధులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి రోజువారీ జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, వృద్ధులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. వృద్ధ తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ, సంక్షేమానికి సంబంధించిన చట్టం ప్రకారం వారికి కల్పించిన రక్షణలు, పోషణ పొందే హక్కు, గౌరవప్రదమైన జీవనం గడపే హక్కు వంటి అంశాలను విపులంగా వివరించారు. పిల్లలు లేదా కుటుంబ సభ్యులు పోషణ చేయకపోతే చట్టబద్ధంగా ఫిర్యాదు చేసి న్యాయం పొందే అవకాశం ఉందని స్పష్టం చేశారు. వృద్ధులు ఎదుర్కొంటున్న వ్యక్తిగత, కుటుంబ సంబంధిత సమస్యలను శ్రద్ధగా విని, అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు జిల్లా న్యాయ సేవా సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తమ హక్కుల కోసం ఎవరూ భయపడకుండా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హన్వాడ కేజీబీ హాస్టల్‌పై అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విద్యార్థినుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి లోపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశం





**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీ) హాస్టల్‌ను అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ నిర్వహణ, వసతి, భోజన, విద్యా సదుపాయాలపై సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మొదటగా వంటశాలను పరిశీలించిన ఆయన, మెను ప్రకారం పోషకాహారం అందుతున్నదా లేదా అనే విషయంపై వార్డెన్‌ను ప్రశ్నించారు. ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానం, వంటగది పరిశుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు. తాగునీటి సదుపాయం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, ఆహార నాణ్యతలో రాజీ పడకూడదని సూచించారు. తదుపరి హాస్టల్ గదులు, పడకలు, మరుగుదొడ్లు, స్నానాల గదులను తనిఖీ చేసి పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రాంగణంలో పరిశుభ్రత మెరుగుపరచాలని, అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడిన అదనపు కలెక్టర్, వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. చదువుకు అనుకూల వాతావరణం కల్పించడంలో ఎటువంటి లోటు ఉండకూడదని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించి విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌తో పాటు కేజీబీవీఎస్‌ఓ అనురాధ, విద్యాశాఖ అధికారులు, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు మిర్చి ,కంది రైతుల ఆందోళన

పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు





**మాచవరం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాను వాయుగుండం గా మారి మాచవరంలో మంగళవారం వర్షం కురియడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ఆరుగాలం శ్రమించి పండించిన మిర్చి కంది పంట ఇప్పటికే వారం రోజులుగా ఎండలకు కల్లాల్లో ఆరబెట్టుకుంటున్నారు. మిర్చి ఆరిపోయి పంటను అమ్ముకునే సమయానికి ఇలా అకాల వర్షాలు రావడంతో ఆ పంటను కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు మాచవరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ కాలనీలో మంగళవారం ఉదయం వర్షం పడటంతో వెంటనే ఆరబోసిన కందులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు అలాగే మిర్చి పంట కూడా నష్టపోకుండా వాటిపై పరదా పట్టలను కప్పి రక్షించుకున్నారు. వర్షం ఇలాగే కొనసాగితే మిర్చిలో తెల్ల కాయ ఏర్పడి ధరలు తగ్గి అవకాశం ఉందని అలాగే కందులు కూడా ధరలు తగ్గుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# కే. రామకృష్ణారావు దిశానిర్దేశం ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి





**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన దూరదర్శి సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతున్న ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు, పదవ తరగతి పరీక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో మాస్ కాపీయింగ్, చీటింగ్, ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి అక్రమాలను కట్టడి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సమస్యాత్మక కేంద్రాలను ముందుగానే గుర్తించి కూర్చునే బృందాలు, సంచార బృందాలను ఏర్పాటు చేసి కఠిన నిఘా కొనసాగించాలని తెలిపారు. యోగితా రాణా సూచనలు ప్రతి కేంద్రంలో మౌలిక వసతులు తప్పనిసరి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో డబుల్ డెస్క్ బెంచీలు ఏర్పాటు చేయాలని, గాలి--వెలుతురు సదుపాయం ఉండేలా చూడాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి తాగునీరు, మరుగుదొడ్లు వంటి వసతులు కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రతి కేంద్రంలో ఆరోగ్య సహాయకుల ద్వారా వైద్య సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలు పరీక్షల సమయంలో మూసివేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాలను పోలీసు పహారాలో కేంద్రాలకు తరలించి, బలమైన గదుల్లో భద్రపరచాలని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు మాత్రమే నిఘా కెమెరాల సమక్షంలో ప్రశ్నాపత్ర కవర్లు తెరవాలని ఆదేశించారు. పరీక్షకు గరిష్టంగా ఐదు నిమిషాల ఆలస్యంతో వచ్చిన విద్యార్థులను అనుమతించాలని, ప్రతి కేంద్రంలో ప్రత్యేక వస్తువుల గది ఏర్పాటు చేసి బ్యాగులు, పుస్తకాలు అక్కడే ఉంచేలా చూడాలని తెలిపారు. హాల్ టికెట్, అవసరమైన వ్రాత సామగ్రితో మాత్రమే ప్రవేశం కల్పించాలని స్పష్టం చేశారు.

### జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జిల్లా కార్యాలయం నుండి పాల్గొన్నారు. జిల్లాలో నిర్వహించబోయే పరీక్షల కోసం విద్య, వైద్య, పోలీసు శాఖల సమన్వయంతో అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా సాగేందుకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కౌసర్ జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జమిలి...!

రాజ్యాంగ సవరణ అవసరం లేకుండానే ఎలక్షన్స్

2029లో ఒకేసారి లోక్సభ, అసెంబ్లీ ఎన్నికలు

కేంద్ర ఎన్నికల సంఘానిదే తుది నిర్ణయం

జమిలిని పదే పదే ప్రస్తావిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

వ్యూహాత్మకంగా 'జనగణన ఏడాదిని ప్రకటించిన కేంద్రం

నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లు అమలుకు చాన్స్






**ప్రతినిధి కురుపాటి గణేష్ నల్గొండ బ్యూరో ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణాలో జమిలి ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది. 2028 చివర్లో కాకుండా 2029 ఏప్రిల్ లేదా మే నెలలో రాష్ట్రంలో ఎన్నికలు ఉంటాయని సీఎం రేవంత్ కొద్ది రోజులుగా పదేపదే చెబుతున్న మాట. ఒకేసార్ లోక్సభ, రాష్ట్రంలోని అసెంబ్లీకి ఎన్నికలు జరు గుతాయని ఆయన ధీమాగా ఉన్నారు. తద్వారా తనకు మరో ఆరు నెలల పాలన సమయం అదనంగా కలిసి వస్తుందని అంటున్నారు. దీనిపై న్యాయ నిపుణులు, ఎన్నికల సంఘం అధికారులు సైతం ఎలాంటి రాజ్యాంగ ప్రక్రియ అవసరం లేకుండా సీఈసీ అనుకుంటే జమిలి ఎన్నికలు నిర్వహించవచ్చని చెబుతున్నారు. మామూలుగా తెలంగాణ అసెంబ్లీకి 2028 నవంబర్ లేదా డిసెంబర్లో జరగాల్సి ఉంది,ప్రస్తుత అసెంబ్లీ గడువు 2028 డిసెంబర్ 8తో ముగియనుంది. అసెంబ్లీ గడువు ముగిసే ముందు 6 నెలలు కానీ, గడువు ముగిసిన 6 నెలల తరువాత ఎన్నికలు నిర్వహించే అధికారం కేంద్ర దీనికోసం ఎన్నికల సంఘానికి ఉందని న్యాయ నిపుణులు అంటున్నారు. ప్రత్యేకంగా కేంద్రం ఎలాంటి రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు సాధ్యంకాకపోయినా.. రాష్ట్రంలో మాత్రం జమిలి ఎన్నిక సాధ్యం అవుతుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..కేంద్రం, ఎన్నికల సంఘం ఓకే అంటే చాలని పేర్కొన్నారు. తెలంగాణతో పాటుగా రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఢిల్లీ రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరగాల్సి ఉంది. ఒకవేళ తెలంగాణలో జాప్యమైతే మిగతా చోట్ల జమిలి ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని చెబుతున్నారు..

# సర్కారీ లాగిన్ ప్రైవేట్ పెత్తనం...!

గట్టుప్పలలో బట్టబయలైన రిజిస్ట్రేషన్ల కుంభకోణం




**ప్రతినిధి కురుపాటి గణేష్ గట్టుప్పల్ మండలం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల మండల తహశీల్దార్ కార్యాలయంలో బట్టబయలైన అక్రమ రిజిస్ట్రేషన్ల దందా -- ప్రైవేట్ వ్యక్తులకు అధికారిక లాగిన్లు, దొంగ పట్టాల సృష్టిపై ప్రజల ఆగ్రహం,నవమాసాల క్రితం ఏర్పాటైన గట్టుప్పల మండల కేంద్రంలోని తహశీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న భూ దందాలు సంచలనం సృష్టిస్తున్నాయి..బాధ్యతాయుతమైన పదవిలో ఉండి భూములను రక్షించాల్సిన ఎమ్మార్వో గారు, తన అధికారిక లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ప్రైవేట్ వ్యక్తులకు (దళారులకు) అప్పగించి అక్రమ రిజిస్ట్రేషన్లకు తెరలేపడంపై మండల ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు..

### ముఖ్య ఆరోపణలు...!

అనధికార వ్యక్తుల పెత్తనం: ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మార్వో మాత్రమే నిర్వహించాల్సిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను, కార్యాలయంతో సంబంధం లేని ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నారు. దీనివల్ల గోప్యత లోపించడమే కాకుండా అక్రమాలకు ఆస్కారం ఏర్పడింది.

### నకిలీ (దొంగ) పట్టాల సృష్టి...!

ఎటువంటి ఆధారాలు లేని భూములకు, వివాదాస్పద స్థలాలకు మరియు ప్రభుత్వ భూములకు సైతం దొంగ పట్టాలు (నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాలు) సృష్టించి గట్టుప్పల మండల పరిధిలో అక్రమంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారు.

### ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి...!

అధికారిక ప్రక్రియను పక్కన పెట్టి, ప్రైవేట్ వ్యక్తుల ద్వారా సాగుతున్న ఈ అనధికారిక లావాదేవీల వల్ల ప్రభుత్వ ఖజానాకు రావలసిన ఆదాయం పక్కదారి పడుతోంది.

### భూ యజమానుల ఆందోళన...!

ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల వల్ల అసలైన భూ యజమానులు తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని మండల రైతులు భయాందోళన చెందుతున్నారు..

### డిమాండ్...!

గట్టుప్పల మండలంలో జరుగుతున్న ఈ భారీ భూ కుంభకోణంపై జిల్లా కలెక్టర్ గారు మరియు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఉన్నత స్థాయి విచారణ జరపాలి. ప్రైవేట్ వ్యక్తులకు లాగిన్ ఇచ్చిన ఎమ్మార్వోపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమంగా సృష్టించిన దొంగ పట్టాలను వెంటనే రద్దు చేయాలి. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించకపోతే మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గట్టుప్పల మండల గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## పట్టణాభివృద్ధి కోసం ప్రత్తిపాటి చేసిన కృషి బృహత్తరమైనది : మున్సిపల్ చైర్మన్ రఫాని



**చిలకలూరిపేట ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్) :** చిలకలూరిపేట పట్టణాన్ని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేసిన కృషి బృహత్తరమైనది అని మున్సిపల్ చైర్మన్ రఫాని కొనియాడారు. పట్టణ అభివృద్ధిపై సమగ్రమైన ఆయన ఆలోచన విధానం కానివ్వండి అమలు పరచిన విజన్ అసామాన్యమని ,ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లే పట్టణ రూపురేఖలు వేగంగా అభివృద్ధివైపు పరుగెడుతున్నాయి తెలిపారు.

### స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ హోదా వల్ల...

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రఫాని మీడియా సమావేశంలో మాట్లాడుతూ, స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ హోదా వల్ల పట్టణంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలు చేరువవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో పట్టణాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

### టిట్కో ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్

టిట్కో ఆవరణలో సుమారు 3 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన షాపింగ్ కాంప్లెక్స్‌కు తన హయాంలోనే శంకుస్థాపన జరగడం అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు.అంతే కాకుండా సుగాలి కాలనీలో కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఇప్పటికే అమృత్ పథకం పనులు ఆటోనగర్, నరసరావుపేట సెంటర్ లో చేతి వృత్తుల వారి కోసం షాపుల నిర్మాణం, అలాగే నూతన చేపల మార్కెట్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని ఇవ్వన్నీ పట్టణ అభివృద్ధికి నిదర్శనాలని పేర్కొన్నారు.నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆలోచన విధానం విజన్ ఉంటుందని వారి నాయకత్వంలో నా జీవితాంతం నడుస్తానని, చైర్మన్ రఫాని స్పష్టం చేశారు.

## ఇళ్లను కోల్పోయిన బాధితులకు స్థలాల కేటాయింపులో ఆలస్యం

ఎంఆర్వోకు వినతిపత్రం స్థలాలు ఇచ్చే వరకు పనులు ఆపాలంటూ డిమాండ్



**నవపేట్. ఫిబ్రవరి 24 .అఖండ భూమి న్యూస్ :** నవాబుపేట మండల కేంద్రంలో ఎర్ర సత్యం చౌరస్తా నుంచి లోపలి రేవు రోడ్డులో గొల్ల బాలయ్య ఇంటి వరకు చేపట్టిన రోడ్డు విస్తరణలో నాలుగు సంవత్సరాల క్రితం పలువురు కుటుంబాలు తమ ఇళ్లను కోల్పోయిన విషయం తెలిసిందే. అప్పటి సర్పంచ్ మరియు సంబంధిత అధికారులు బాధితులకు ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. దీనికి అనుగుణంగా సర్వే నంబర్ 105/772ను గుర్తించి, బాధితులందరికీ జిల్లా కలెక్టర్ ద్వారా ఆమోదం కోసం ఫైలు సిద్ధం చేసినప్పటికీ ఇప్పటివరకు అమలులోకి రాకపోవడంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు సంవత్సరాలుగా 'ఇప్పుడు--అప్పుడు' అంటూ నాన్చుతూ వస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న చిన్నచిన్న స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోలేక, మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతూ, ఇండ్ల ముందు మురుగు కాలువల మధ్య జీవనం కొనసాగిస్తున్నామని బాధితులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో బాధితులు ఎంఆర్వోను కలిసి వినతిపత్రం సమర్పించారు. సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఎంఆర్వో హామీ ఇచ్చినట్లు తెలిపారు. మరోవైపు కాంట్రాక్టర్ సీసీ రోడ్డు పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పినప్పటికీ, తమకు ముందుగా ఇళ్ల స్థలాలు కేటాయించిన తర్వాతే పనులు చేపట్టాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జేకే ట్రస్ట్ చైర్మన్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మండల ఏఎంసీ చైర్మన్ వి. నరసింహా చారి పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులు ఫస్ట్ ర్యాంక్ లక్ష్యం

## వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాల

**పుల్లల చెరువు ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెంలో వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాల లో ఇంటర్ పరీక్షలు . ఇంటర్మీడియట్ విద్యార్థులు ఇంటర్ పరీక్షలు సోమవారం ఫస్ట్ ఇయర్ విద్యార్థులు మంగళవారం సెకండియర్ విద్యార్థులు ఇష్టపడి చదివి ఫస్ట్ ర్యాంక్ లక్ష్యంగా పెట్టుకొని ఎగ్జామ్ రాసినట్టు ప్రిన్సిపల్ కే అనుకమరావు ఏఓపి బాలు నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక పరీక్షలు నేటి నుంచి అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రారంభమయ్యాయి. మార్చి 4 వరకు జరగనున్న ఈ పరీక్షల కోసం పూర్తి ఏర్పాట్లు చేశారు. పరీక్షకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్న 12గంటల వరకుపరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సమయపాలన పాటించాలని అధికారులు సూచించారు. ఒక్క నిముషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతించ బోమని ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. విద్యార్థులు 8 గంటల కి చేరుకోవాలని పేర్కొన్నారు. ఈ ఏడాది యర్రగొండపాలెం వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాలలో 500 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. అని ప్రిన్సిపల్ కే .అంకమ్మరావు ఏఓ .పి బాలు నాయక్ స్పష్టం చేశారు . అందులో ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 280 మంది సెకండియర్ విద్యార్థులు220 మంది ఉన్నారు. యర్రగొండపాలెం మండల కేంద్రంలో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.మార్కాపురం రోడ్డు నందు గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, మాచర్ల రోడ్డు ప్రైవేట్ వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాల, వినుకొండ రోడ్డు ప్రైవేట్ గౌతమి జూనియర్ కళాశాల,మాచర్ల రోడ్డులోని గిరిజన గురుకుల బాలుర పాఠశాల, ఏర్పాటు చేశారు. పరీక్షల్లో అక్రమాలు జరగకుండా నిఘా ఉంచేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లను రంగంలోకి దించారు. అన్ని కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు ప్రిన్సిపల్ కే .అంకమ్మరావు ఏఓ .పి బాలు నాయక్ స్పష్టం చేశారు.



# రోగులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

## ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ దేవర యదిద్యా

**యర్రగొండపాలెం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ఏరియా వైద్యశాలకు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా తగిన జాగ్రత్తలు తీసుకో వాలని యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటిం డెంట్ డాక్టర్ దేవర యదిద్యా అన్నారు. మంగళవారం ఏరియా వైద్యశాలలోని అన్ని వార్డులను ఆయన పరిశీలించారు. పలువురు రోగులతో అందుతున్న వైద్య చికిత్సలు, రోగులతో ఆసుపత్రి సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.వైద్యశాలకు వచ్చే రోగులకు ఓపి రాయించే కాడ నుంచి చికిత్సలు అందించే వరకు నర్సింగ్ సిబ్బంది వెంట ఉండి సేవలందించాలన్నారు. వారి లో ఇన్ పేషెంట్లుగా చేరుతున్న వారికి చూపించి వారికి జనరల్ వార్డులను చూయించి బెడ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆ తర్వాత అవసరమైన చికిత్సలు అందించాలని తెలిపారు. వ్యాలకు వచ్చే ప్రజల పట్ల దురుసుగా మాట్లాడటం, చీదరించుకోవడం లాంటివి చేయకూడదన్నారు. సమయపాలన పాటించాలని తెలిపారు. ప్రతి రోజు వైద్యశాలకు 700 నుంచి 750 మంది దాకా వైద్య సేవల కోసం రోగులు వస్తున్నందున నర్సింగ్ సిబ్బంది వారి పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఓ బాలుడికి ఆసుపత్రి ప్రవేశ ప్రాంగణంలోనే ఆయనే స్వయంగా అడిగి తెలుసుకుని అవసరమైన వైద్య పరీక్షలు చేయించి అవసరమైన మందులు. రాసి చికిత్సలు చేయించారు. అనంతరం క్యాజువాలిటీని సందర్శించి అక్కడి పరిస్థితులను వాకప్ చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా మాట్లాడుతూ వైద్యశాల అంటే దేవాలయం లాంటిది, రోగులు ఇక్కడికి ఎంతో ఆశతో చికిత్సలు పొందేందుకు వస్తారు. వారందరికీ చికిత్సలు అందించి సంతోషంగా ఇంటికి పంపించే బాధ్యత మన అందరి పైన ఉంటుంది. ఇదంతా జరగాలంటే వైద్యులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది ఇలా అందరూ సమిష్టిగా కృషి చేస్తేనే జరుగుతుందని ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటిండెంట్ డాక్టర్ దేవర యదిద్యా తెలిపారు.



# భారత్ బల్గేరియా దేశాల పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యునిగా ఎంపీ సానా సతీష్ బాబు

**కాకినాడ, ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** 18వ లోక్‌సభ కాలానికి సంబంధించి భారత పార్లమెంట్‌లో బల్గేరియాతో పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ ఏర్పాటు చేయబడింది.రెండు దేశాల మధ్య పార్లమెంటరీ సంబంధాలను బలోపేతం చేయడం,పరస్పర అవగాహనను పెంపొందించడం,ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించడం ఈ గ్రూప్ ప్రధాన ఉద్దేశ్యం.లోక్‌సభ స్పీకర్ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుని భారత్–బల్గేరియా దేశాల పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యునిగా నామినేట్ చేశారు.ఈ నియామకం ద్వారా భారత్ మరియు బల్గేరియా దేశాల మధ్య పార్లమెంటరీ స్థాయిలో సత్సంబంధాలు మరింత బలపడనున్నాయి.



# పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. ఎంపీడీవో విష్ణు చిరంజీవి



**మాచవరం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని మాచవరం ఎంపీడీవో విష్ణు చిరంజీవి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గ్రామాల్లోని చెత్త సేకరించేందుకు మూడు చక్రాల సైకిళ్ల ను సంబంధిత సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విష్ణు చిరంజీవి మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామాల్లో చెత్తన సేకరించాలని ఆ తర్వాత చెత్తను చెత్త సంపద కేంద్రానికి తరలించాలన్నారు అలాగే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని సూచించారు ముందుగా మాచవరం మండలం శ్రీ రుక్మిణి పురం, గంగిరెడ్డిపాలెం ,మాచవరం, ఆకు రాజు పల్లి ,మొర్జంపాడు, పిన్నెల్లి గ్రామాలకు చెత్త సేకరణ బండ్లను అందజేశారు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ఆయా గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు సూచించారు ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ ప్రసాద్ ఎంఆర్సి లక్ష్మయ్య సచివాలయం అధికారి ఉషారాణి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు

# పేకాట శిబిరంపై పోలీసుల దాడి,6గురు పేకాటరాయుళ్ళు అరెస్టు,రూ. 2,410/లు నగదు స్వాధీనం

-ఎస్ జి నరేష్



**ఆలమూరు, ఫిబ్రవరి 24(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా,కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం, చొప్పెల్ల గ్రామంలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ పర్యవేక్షణలో, ఆలమూరు పోలీస్ స్టేషన్ ఎస్సై జి. నరేష్ సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి పేకాట శిబిరంపై దాడి చేసారు. గోప్య సమాచారంతో ముందస్తు ప్రణాళిక ప్రకారం అక్కడికి చేరుకున్న పోలీసులు, పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 2,410/లు నగదును స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై 9(1) ఏపీ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు సమాజంలో చెడు ప్రభావం చూపుతాయని, గ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్సై నరేష్ స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని, ఎవరైనా పేకాట లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం.



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో క్యాన్సర్ బారిన పడిన చిన్నారి పూర్ణిమ కోసం మానవత్వం చూపిస్తూ సహాయం చేస్తున్న ప్రతి ఒక్కరికి ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డా షేక్ ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలిపారు సోషల్ మీడియా వేదిక ద్వారా ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ గారి అభ్యర్థనకు స్పందించి చిన్నారి పూర్ణిమా ప్రాణాలు కాపాడటానికి తన వంతు ఫోన్ పే ద్వారా 20వేల రూపాయలు సహాయం చేసిన షేక్ అక్రమ్ గారికి అలాగే 1000 రూపాయలు నగదు సహాయం చేసిన సిద్ధార్థ స్కూల్ కరస్పాండెంట్ షేక్ మహబూబ్ బాషా గారికి ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షకులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతూ మానవత్వం ఇంకా బ్రతికే ఉంది అని చెప్పటానికి ఇది ఒక నిదర్శనం అని తెలిపారు సమాజంలోప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని కోరారు

# హౌసింగ్ నిర్మాణాలు పూర్తి చేసి వెంటనే సకాలంలో బిల్లులు అందజెస్తాం పి డి నాతి బుజ్జి

కొత్తపల్లి,గుమ్మళ్ళదొడ్డి గృహనిర్మాణ లబ్ధిదారుల సమావేశం...



**గోకవరం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** గృహ నిర్మాణాలు వివిధ దశలలో ఉన్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు అందేలా చేస్తామని ప్రతి ఒక్కరు తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని తూర్పుగోదావరి జిల్లా గృహనిర్మాణసంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి అన్నారు. గోకవరం మండలంలోని కొత్తపల్లి, గుమ్మల దొడ్డి హౌసింగ్ లేఔట్ సందర్శించి లబ్ధిదారులతో సమావేశమై మాట్లాడారు. కొత్తపల్లి, గుమ్మలదొడ్డి హౌసింగ్ లేఔట్ లో బేస్మెంట్ లెవెల్ లో -102, రూఫ్ లెవెల్ లో -6 వెంటనే వారికి బిల్స్ ఇన్ టైం లో అప్లోడ్ చేసి 5 రోజుల్లో వారి అమౌంటు వారికి జమ అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని లబ్ధిదారులకు తెలిపారు.గుమ్మలదొడ్డిలో హౌసింగ్ లేఔట్ కు సరైన రహదారి మార్గము లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకుని వెళ్ళగా స్పందించిన ఎమ్మెల్యే రాజమహేంద్రవరం, రంపచోడవరం నేషనల్ హైవే రోడ్డు లో బావాజీ పేట నుండి నేరుగా హౌసింగ్ లేఔట్ కు మార్గం ఏర్పాటు చేసి 2.50 లక్షలతో మండల పరిషత్ నిధులతో గ్రావెల్ రోడ్డు ప్రస్తుతము నిర్మాణానికి ఆదేశాలు ఇవ్వడంతో నిర్మాణ దశలో ఉందని ఎంపీడీవో గోవింద్ తెలిపారు. గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి తో పాటు గోకవరం ఎంపీడీవో ఎం.గోవింద్, హౌసింగ్ డి ఇ రామారావు, ఎ ఇ సాయిబాబా, ఎ పి ఓ అప్పలరాజు, ఎ పి ఎమ్ జయంతి రాజు మరియు కొత్తపల్లి పంచాయతీ కార్యదర్శి రమేష్, వివిధ గ్రామాల రెవెన్యూ సిబ్బంది గృహ నిర్మాణ శాఖ సిబ్బంది ఉన్నారు.

# నేడు సీఎం సభ ను విజయవంతం చేద్దాం గుర్రపుశాల టిడిపి నాయకులు విస్తృత ప్రచారం



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం పట్టణం నందు నేడు ఉదయం 11 గంటలకు స్థానిక సాయి బాలాజీ స్కూల్ ఎదురుగా నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు భారీగా తరలిరావాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు ఆదేశాల మేరకు . యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల గ్రామంలో గడప గడప ప్రచార కార్యక్రమం టిడిపి నాయకులు నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ సభ ప్రాముఖ్యతను వివరించారు. త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి పశ్చిమ ప్రాంత ప్రజల కల సహకారం చేసిన సీఎం చంద్రబాబుకు, నూతన మార్కాపురం జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాక చారిత్రాత్మకమని, జిల్లా అభివృద్ధి దిశగా ఇది కీలక ఘట్టమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ సభను ఘనంగా విజయవంతం చేయాలని కోరారు. అలాగే మన గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని టీడీపీ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోక శివయ్య పిట్టమల్ల బొర్రయ్య ఎస్సీ సెల్ నాయకులు మామిళ్ళ యేసయ్య దారా నాగేశ్వరరావు మాజీ గ్రామ ప్రధాన కార్యదర్శి సింగారపు చెన్నయ్య మండ్ల రామాంజనేయులు సింగారపు ఆంజనేయులు సింగారపు వీరయ్య ముండ్ల దయాకర్ గ్రామ పెద్దలు వడ్లమూడి కోటయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బాలికను వేధించిన కేసులో యువకుడు అరెస్ట్



**గోకవరం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** కామరాజుపేట హై స్కూల్ నందు 7 వ తరగతి చదువుతున్న బాలికను కొత్తపల్లి గ్రామానికి చెందిన కాళ్ళ రాకేశ్ ఏ రాకీ అనువాడు బాలిక స్కూల్ వెళ్ళు క్రమంలో ఆమెను ఆపి ప్రేమ పేరుతో వేధిస్తున్నాడన్న బాలిక తల్లి ఫిర్యాదు పై పోక్సో కేసు నమోదు చేసి, సదరు రాకేశ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం రాజమహేంద్రవరం 1వ అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ వారివద్ద హాజరుపరిచినట్లు గోకవరం ఎస్సై వి.ఎన్.వి.పవన్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు, మహిళల పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎలాంటి వేధింపులు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# డాక్టర్ చీదేళ్ల నాగేశ్వరరావుకు స్వర్ణ నంది సేవా సామ్రాట్ అవార్డ్



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణానికి చెందిన కళ విభూషన్,ఎన్టీఆర్ జాతీయ రత్న అవార్డు గ్రహీత,ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చీదేళ్ళ నాగేశ్వరరావుకు స్వర్ణ నంది సేవా సామ్రాట్ అవార్డు లభించింది.తెలంగాణలోని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఆదర్శ కళా నిలయం ఆధ్వర్యంలో జరిగిన తెలుగు టెలివిజన్,స్వర్ణ నంది అవార్డ్స్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో సినిమా,టీవీ ఆర్టిస్,ఆదర్శ కళా నిలయం సిఫ్ అడ్వైజర్ రాజేంద్ర చేతుల మీదుగా డాక్టర్ చీదేళ్ళ నాగేశ్వరరావు ఈ అవార్డు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు టెలివిజన్ సీనియర్ యాక్టర్ శృతి,భార్గవి రాజ్,నిఖిత చౌదరి,ఉప్పల హనుమంతరావు,చిదేళ్ళ వెంకట సుబ్బారావు,గోపురం గురునాథ్,నల్లబోతుల సుబ్బారావు,తెనాలి ఉమా మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేటలో పర్యటించిన ఎంపీడీవో ఎం ఎస్ శ్రీనివాస్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల లింగంపేట గ్రామంలో మంగళవారం నాతవరం మండలం ఎంపీడీవో ఎంఎస్ శ్రీనివాస్ పర్యటించారు ముందుగా ఆ గ్రామంలో గల పాఠశాల సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారిని అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు అనంతరం పాఠశాలలో సౌకర్యాల గురించి ఆరా తీశారు క్రమశిక్షణలో ఉండి ఉన్నతమైన స్థాయికి విద్యార్థినీ విద్యార్థులు ఎదగాలని ఆయన సూచించారు విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందించాలని తెలిపారు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారమును క్రమంగా పిల్లలకు పంపిణీ చేయాలని గ్రామంలో జరిగిన యూనిసైడ్ ఫ్యామిలీ సర్వే ను పరిశీలించారు త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అక్రమ సాగు ఆగకపోతే కరెంట్ కట్ చేస్తాం



**కాట్రేనికోన ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలం దొంతికూరు గ్రామంలో మంచినీటి చెరువు సాగుకు అనుమతులు పొంది ఉప్పునీటి సాగు చేస్తున్న రైతుకు మంగళవారం తాసిల్దార్ ఆధ్వర్యంలోని మండల కమిటీ నోటీసులు జారీ చేసింది. కొత్తపల్లి నరసింహమూర్తి అనే వ్యక్తి చేపల చెరువు చేసేందుకు అనుమతి పొందాడు. తర్వాత దానిని రొయ్యల చెరువుగా మార్చాడు. ఉప్పు నీటిని పక్కనే ఉన్న మంచినీటి బోదేలోకి దింపడంతో చుట్టుపక్కల వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో బాధితులు జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ సంబంధిత విషయమై క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులకు న్యాయం చేయాలని మండల స్థాయి కమిటీని ఆదేశించారు. దీంతో తాసిల్దార్, విద్యుత్ శాఖ ఏఈ, మత్స్యశాఖ ఏఈ, వ్యవసాయ శాఖ తోపాటు సంబంధిత అధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. వాస్తవాలను నిగ్గు తేల్చారు. దీంతో కొత్తపల్లి నరసింహమూర్తికి నోటీసులు జారీ చేశారు. చేపల చెరువు గా మార్చుకోవాలని, లేదా విద్యుత్ కనెక్షన్ ను తీసేస్తామని హెచ్చరించారు.

# నాతవరంలో గ్రామపంచాయతీ సొంత ఆదాయ వనరులపై శిక్షణా కార్యక్రమం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ ఆర్ జి ఎస్ ఎ ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులకు గ్రామపంచాయతీ సొంత ఆదాయ వనరులపై ప్రత్యేక శిక్షణ సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిపారు శిక్షణలో గ్రామపంచాయతీల ఆర్థిక సామర్థ్యాన్ని పెంపొందించడం సంతల నిర్వహణ వేలం పాటలు ప్లాన్ అప్రూవల్ మరియు ప్రాపర్టీ టాక్స్ వసూలు తలసాయం మరియు సోషల్ ఫారెస్ట్ వంటి మార్గాల ద్వారా గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అగుటకు తద్వారా ప్రజలకు సమగ్ర సేవలు అందించడం సుపరిపాలన అందించడం లక్ష్యంగా ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రధానంగా గ్రామస్థాయి సమస్యలను గుర్తించడం అభివృద్ధి కార్యక్రమంలో సరియైన రూపకల్పన నిధులు వినియోగ పారదర్శక రోజువారి సమీక్షలు చేపట్టడం వంటి అంశాలను వివరించారు గ్రామపంచాయతీ ఆర్థిక సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా స్థానిక స్థాయిలో ప్రజలు సమస్యలను వేగవంతంగా పరిష్కరించగలమని ప్రణాళికలు సమద్వంతకములు అవుతాయని చెప్పారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే విష్ణుమూర్తి ఏ కుర్మారావు తదితరులు పాల్గొన్నారు

# మట్టి మిద్ద కూలి వృద్ధ మహిళ మృతి..! జాతర ముందు కొణిదెలలో విషాదం..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో గురువారం విషాద ఘటన చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గ్రంధి లక్ష్మీదేవి జమాల్ బాషా ఇంటిలో జొన్నలు ఆడించే జిన్ను వద్దకు జొన్నలు పట్టించుకోవడానికి వెల్లగా ఉన్నట్టుండి పైభాగంలోని మట్టి మిద్ద ఒక్కసారిగా కూలిపోయింది.ఈ ఘటనలో గ్రంధిలక్ష్మీదేవి (75 సంవత్సరాలు) మట్టిమిద్ద కింద ఇరుక్కొని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.అదే సమయంలో జొన్నలు పట్టించుకోవడానికి అక్కడికి వచ్చిన కురువ సాలమ్మకు మట్టి మిద్ద కూలడంతో తీవ్ర గాయాలయ్యాయి.ఆమెకు చేయి విరిగినట్లు సమాచారం.గాయపడిన సాలమ్మను స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు.ఇదిలా ఉండగా,కొణిదెల గ్రామంలో వచ్చేనెల1వ తేదీ,2వ తేదీల్లో జాతర జరగనున్న నేపథ్యంలో ఈ విషాద ఘటన చోటుచేసుకోవడంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి.లక్ష్మీదేవి మృతితో కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నేడు సీఎం ను సభ విజయవంతం చేద్దాం టిడిపి మండల అధ్యక్షులు పోట్ల గోవిందు



**పుల్లల చెరువు ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం పట్టణం నందు రేపు ఉదయం 11 గంటలకు స్థానిక సాయి బాలాజీ స్కూల్ ఎదురుగా నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు భారీగా తరలిరావాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు ఆదేశాల మేరకు. పుల్లలచెరువు మండల అధ్యక్షుడు పోట్ల గోవిందు మండలంలోని అన్ని గ్రామంలో గడప గడప ప్రచార కార్యక్రమం టిడిపి నాయకులు నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ సభ ప్రాముఖ్యతను వివరించారు. త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి పశ్చిమ ప్రాంత ప్రజల కల సహకారం చేసిన సీఎం చంద్రబాబుకు, నూతన మార్కాపురం జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాక చారిత్రాత్మకమని, జిల్లా అభివృద్ధి దిశగా ఇది కీలక ఘట్టమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ సభను ఘనంగా విజయవంతం చేయాలని కోరారు. అలాగే పుల్లలచెరువు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరు కావాలని కోరుతున్నాను.

# 27న బోయబొంతిరాళ్ళ లో శ్రీ సుంకులాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట



**క్రిష్ణగిరి ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 27వ తేదీన బోయబొంతిరాళ్ల గ్రామంలో శ్రీ సుంకులా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ జె.రవిమోహన్ తెలిపారు.దాతల సహకారంతో గ్రామంలో40 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన శ్రీ సుంకులా పరమేశ్వరి ఆలయ నిర్మాణం పనులు పూర్తి అయ్యాయని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ నెల 25,26తేదీలలో వేద పండితులచే నూతన ఆలయంలో యాగాదిహోమాలు, పూజలు నిర్వహించి 27న అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవశీ నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అమ్మవారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా 26వ తేదీన రాత్రి చిన్న టేకూరు అంజి బృందం వారిచే సీతారామాంజనేయస్వామి చెక్కభజన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని గ్రామ పెద్దలు తెలిపారు.

అఖండ భూమి

బుధవారం 25-02-2026

## అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలను పటిష్టంగా నిర్వహించాలి

భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా







**నంద్యాల, ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్) :** అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను ఎటువంటి లోపాలు లేకుండా భక్తిశ్రద్ధలతో, పటిష్టంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో బ్రహ్మోత్సవాల నిర్వహణపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఆలయ పరిపాలనాధికారి రామానుజన్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 21వ తేదీన ప్రారంభమైన అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 4వ తేదీ వరకు నిర్వహించబడుతున్నాయని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎగువ మరియు దిగువ అహోబిలాల్లో జరిగే కళ్యాణోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రవేశ మార్గాల వెంట చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసరాలను శుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని డీపీఓను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తగిన వైద్య సిబ్బంది, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. పార్కింగ్ సదుపాయాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్డీఓను ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని జలప్రసాదం కౌంటర్ల సంఖ్యను పెంచాలని సూచించారు. భక్తుల రవాణా సౌకర్యార్థం అవసరమైన సంఖ్యలో బస్సులు సిద్ధంగా ఉంచాలని, బ్రహ్మోత్సవాల సమయంలో టోల్ రుసుము మినహాయింపుపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రముఖుల వేదిక, రథం తదితర ఏర్పాట్లను ఆర్ ఄ బీ అధికారులు సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. విద్యుత్ తీగలు ఎక్కడా వేలాడకుండా భద్రతా ప్రమాణాలు పాటించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. దిగువ అహోబిలంలో లడ్డు కౌంటర్లను పెంచి భక్తుల రద్దీని తగ్గించాలని పేర్కొన్నారు. త్రాగునీరు మరియు ఇతర అవసరమైన వస్తువులు ఒకే ధరకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత తహశీల్దార్‌కు ఆదేశించారు. నీటి కుంటల వద్ద భద్రతా చర్యలుగా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, క్యూలైన్లలో ఉన్న భక్తులకు త్రాగునీరు, మజ్జిగ సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## వేసవిలో నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సమగ్ర చర్యలు

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో చలివేంద్రాలు - ట్రాఫిక్ కూడళ్లలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలి

వంద శాతం ఇన్‌లైన్ క్లోరినేషన్ అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా






**నంద్యాల, ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్) :** రానున్న రోజుల్లో ఎండ తీవ్రత పెరుగనున్న నేపథ్యంలో వేసవిలో నీటి ఎద్దడిని పకడ్బందీగా అధిగమించేలా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా నీటి మరియు పరిశుభ్రత కమిటీ సమావేశం నిర్వహించారు.లి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి, వాటిలో నిరంతర త్రాగునీటి సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రజా రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో తాత్కాలిక త్రాగునీటి సదుపాయాలు కల్పించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులకు సూచించారు. అలాగే ప్రధాన ట్రాఫిక్ కూడళ్లలో, సిగ్నల్ ప్రాంతాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో కేవలం బ్లీచింగ్‌కే పరిమితం కాకుండా, వంద శాతం ఇన్‌లైన్ క్లోరినేషన్ అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇన్‌లైన్ క్లోరినేషన్ ద్వారా డయేరియా వంటి నీటిజన్య వ్యాధులను సమర్థవంతంగా నివారించవచ్చున్నారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఎక్కడా త్రాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆళ్లగడ్డ, చాగలమర్రి, సంజామల, ఆత్మకూరు మండలాల్లో చేతిపంపుల మరమ్మత్తుల కోసం పంపిన ప్రతిపాదనలను త్వరితగతిన ఆమోదించి పనులు పూర్తి చేయాలన్నారు. వేసవి కాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా వ్యవహరించి సమగ్ర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో రిలే నిరాహార దీక్షలు...






**వెల్దుర్తి ఫిబ్రవరి 23 (అఖండ భూమి న్యూస్) :** వెల్దుర్తి ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎమ్మార్వో కార్యాలయం రిలే నిరాహార దీక్షలు సోమవారం చేపట్టారు. వెల్దుర్తి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ యూనియన్ కార్యకర్తలు రేణుక మహేశ్వరి షబానా సరస్వతి సుజాత రిలే నిరాహార దీక్షలు చేపట్టారు ఈ కార్యక్రమం ఏపీఅంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ యూనియన్ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు ఎస్ చాందిని ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి ఎండిఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది చాందిని మాట్లాడుతూ గతంలో 42 రోజుల నిరాహార దీక్ష చేపట్టినప్పుడు ప్రతిపక్షంలోఇప్పుడు ఉన్న ప్రభుత్వం. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మీ న్యాయమైన కోరికలకి మేము పూర్తి మద్దతు తెలుపుతామని చెప్పినారు కానీ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల అవుతున్న ఎలాంటి హామీ నెరవేర్చలేదు కాబట్టి మా న్యాయమైన కోరికలు తీరేంతవరకు ఈ రిలేనిరాహార దీక్ష కొనసాగుతుంది. ఈదీక్షకు మద్దతుగా ఏపీ భవన కార్మిక నిర్మాణ యూనియన్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు జి నాగమద్దయ్య సంఘీభావం తెలిపినారు. వెల్దుర్తి ప్రాజెక్ట్ కార్యదర్శి సుజాత సంధ్యారాణి మాట్లాడుతూ సోమవారం సాయంత్రం చర్చలకు జరపాలని నిర్ణయించినారు మానాయమైన కోరికలు అనుగుణంగా లేకుంటే ఈ రిలే దీక్షలు ఇలాగనే కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భవన నిర్మాణ జిల్లా అధ్యక్షుడు నాగమద్దయ్య మాట్లాడుతూ వీరి కష్టం తగ్గట్టు వారు వేతనాలు పెంచాలని అడుగుతున్నారు అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వెల్దుర్తి క్రిష్ణగిరి మండలాలు అంగన్వాడీ టీచర్స్ అందరూ పాల్గొన్నారు ఏఐటీయూసీ వెల్దుర్తి మండల అధ్యక్షుడు మాధవస్వామి అనిల్ రామాంజనేయులు మొదలగువారు పాల్గొన్నారు.

# భూ కబ్జాదారుడు పై అధికారుల విచారణ

చక్రం తిప్పుతున్న వైసిపి నాయకులు...

ఏమి పట్టనట్టుగా టిడిపి నాయకులు...

మండల అధికారుల ఆగ్రహం..







**వెల్దుర్తి, ఫిబ్రవరి 23 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండల పరిధిలోని రామళ్లకోట గ్రామ పొలిమేరలో గల 23వ సర్వే నంబర్ భూమి వివాదం ప్రస్తుతం మండలంలో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూమిగా నమోదు ఉన్న ఈ భూమిపై అక్రమ తవ్వకాలు, మట్టిని తరలింపు జరిగిందన్న ఆరోపణలు వెలువడడంతో అధికారులు రంగంలోకి దిగినట్లు సమాచారం.

### ప్రభుత్వ భూమిలో అక్రమ తవ్వకాలు

గ్రామానికి చెందిన గుంత వెంకటేష్ అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో గుంతలు తవ్వి మట్టిని అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత రైతుకు ఇప్పటికే మూడు నుంచి ఐదు ఎకరాల వరకు స్వంత భూమి ఉన్నప్పటికీ, అదనంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు చెబుతున్నారు.

### రాజకీయ అండదండల ఆరోపణలు

ఈ వ్యవహారంలో స్థానిక వైసీపీ నాయకులు, గ్రామ సర్పంచ్ అండదండలతో భూమి ఆక్రమణ జరిగిందని గ్రామస్తుల నుంచి సమాచారం అందుతోంది. ప్రభుత్వ భూమిని చదును చేస్తూ గత ఆరు నెలలుగా ఆక్రమణ కొనసాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై గ్రామ విఆర్ఓకు ఎటువంటి సమాచారం లేదని తెలిపినట్లు తెలుస్తోంది.

### ఉన్నతాధికారుల ఆదేశాలు

ఈ అంశంపై పత్రికల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు అక్రమార్కులపై విచారణ జరపాలని మండల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దీంతో తాసిల్దార్ కార్యాలయం దృష్టి ఈ వ్యవహారంపై సారించినట్లు తెలిసింది.

### భూమిలేని నిరుపేదల పేరుతో వివాదం


గుంత వెంకటేష్‌తో పాటు మరికొందరు "మాకు ఎటువంటి పొలం లేదు" అంటూ స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రాతపూర్వకంగా ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వ భూమిని నిజమైన భూమిలేని నిరుపేదలకే కేటాయించాల్సి ఉండగా, ఇప్పటికే భూములు కలిగిన వారు పేదలమని చెప్పి ఆక్రమించడం సమంజసమా? అనే ప్రశ్నలు ప్రజల మధ్య వినిపిస్తున్నాయి.

**మండల అధికారుల ఆగ్రహం :** మండలాధికారులు నీకు ఎవరు పర్మిషన్ ఇచ్చారు ఎందుకు అలా చేశారు మీరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి, తర్వాత పేదలమని చెప్పడం సరికాదని కొందరు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. నిజానిజాలు వెలికితీయడానికి అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ వ్యవహారం మండల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారగా, విచారణ ఫలితాలు ఎలా ఉంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది..

# రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలి

జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా ఆదేశాలు



**నంద్యాల, ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలోని ప్రధాన ఆదాయ వనరులైన ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా తదితర శాఖలకు కేటాయించిన వార్షిక ఆదాయ లక్ష్యాలను వందశాతం సాధించడమే కాకుండా, అధిగమించే దిశగా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదాయ వనరుల పెంపుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు. సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు ఎక్సైజ్, మైనింగ్, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ శాఖ మార్చి 31 నాటికి రూ.1,105 కోట్ల ఆదాయాన్ని సాధించే లక్ష్యాన్ని నిర్దేశించగా జనవరి 31 నాటికి 803 కోట్ల ఆదాయం ఆర్జించినప్పటికీ, మిగిలిన రూ.193 కోట్ల లక్ష్యాన్ని మార్చి నెలాఖరు వరకు సాధించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే మైనింగ్ శాఖ మార్చి చివరి నాటికి మొత్తం రూ.247 కోట్ల లక్ష్యం (మేజర్ మినరల్స్ కింద రూ.195 కోట్లు, మైనర్ మినరల్స్ కింద రూ.52 కోట్లు) నిర్దేశించగా ఇప్పటివరకు మేజర్ మినరల్స్ ద్వారా రూ.140.05 కోట్లు, మైనర్ మినరల్స్ ద్వారా రూ.70.31 కోట్లు కలిపి రూ.210.36 కోట్లు వసూలైనట్లు వెల్లడించారు. మిగిలిన రూ.36.64 కోట్ల వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శాఖల సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ మైనింగ్ అధికారులను ఆదేశించారు. వాణిజ్య పన్నులు శాఖ ద్వారా ఫిబ్రవరి చివరి నాటికి రూ.677.02 కోట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు రూ.531.59 కోట్లు వసూలైనట్లు తెలిపారు. మిగిలిన రూ.145.43 కోట్ల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ముఖ్యంగా జీఎస్టీ బకాయిల కింద ఉన్న రూ.80.44 కోట్లను బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని వసూలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి మార్చి చివరి నాటికి రూ.201 కోట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు రూ.183 కోట్లు ఆర్జించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని నిర్దిష్ట కార్యాచరణతో సాధించాలని ఆదేశించారు. రవాణా శాఖ ద్వారా మార్చి నాటికి రూ.160.54 కోట్ల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు రూ.133.79 కోట్లు వసూలైనట్లు తెలిపారు. మిగిలిన రూ.26.75 కోట్ల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. లీగల్ మెట్రాలజీ శాఖ నుండి రూ.77 లక్షల లక్ష్యానికి గాను ఇప్పటికే రూ.76 లక్షలు వసూలైనట్లు తెలిపారు. లక్ష్యాన్ని పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే రెవెన్యూ ఆదాయంలో స్పష్టమైన వృద్ధి కనిపించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదాయ వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, లక్ష్య సాధనలో ఎలాంటి అలసత్వం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# అంగన్వాడీల మహాధర్నాను జయప్రదం చేద్దాం





విజయవాడ ఫిబ్రవరి 23 (అఖండ భూమి న్యూస్) : సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి శ్రీమతి. సంధ్యారాణి అంగన్వాడిల మూడు సంఘాల నేతలను సెక్రటేరియట్ కు చర్చలు జరిగాయి. వేతనాలు పెంపుకు సంబంధించి, నిర్దిష్టమైన నిర్ణయం చేయకుండా, మిగతా విషయాలన్నీ చర్చించారు.. వేతనాలు పెంపుఅంశం గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి మాట్లాడతానని తెలియజేశారు..రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు మినీ టీచర్లు గత ఏడు సంవత్సరాల నుండి గౌరవ వేతనాలు పెరగక, రోజురోజుకు పెరుగుతున్నటువంటి నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కుటుంబ నిర్వహణ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేతనాలు పెంచేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని మూడు సంఘాల నేతలు ఐసిడిఎస్ గౌరవ మంత్రివర్యులకు తెలియజేశారు. ఫిబ్రవరి 23 ఈరోజు నుండి నిరాహార దీక్షలు, రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించామని, గౌరవ వేతనాల పెంపు విషయము నిర్దిష్టంగా చెప్పనందున, రేపటినుండి, యధావిధిగా నిరాహార దీక్షలు కొనసాగిస్తామని, మార్చి2 వ తేదీన, మూడు సంఘాల ఆధ్వర్యంలో విజయవాడలో మహాధర్నాను నిర్వహిస్తామని, అంతవరకు నిరాహార దీక్షలను కొనసాగిస్తామని, మూడు సంఘాల నేతలు మంత్రిగారికి విన్నవించాము. ఇప్పటికైనా ముఖ్యమంత్రివర్యులు, అంగన్వాడీలకు వేతనాలుపెంచాలని కోరుతున్నాము.యిచ్చిన హామీని, అమలుకు పూర్తిగా ఒకటిన్నర సంవత్సరం సమయం ఇచ్చామని, ఇప్పటికే అనేక పర్యాయములు శాఖ మంత్రివర్యులకు వినతి పత్రాలు ఇచ్చి చర్చించామని,, త్వరలో ముఖ్యమంత్రివర్యులతో మాట్లాడతానని, చెప్పి మటన్ పెట్టండి సోమవారం చర్చలకు పిలిపించి, ముఖ్యమంత్రితో మాట్లాడేదాకా, మీ ఉద్యమాలను ఆపాలని మంత్రి తెలియచేశారు, అందుకు కింది స్థాయిలో వర్కర్స్ హెల్పర్స్ సిద్ధంగా లేరని కచ్చితంగా ఈ బడ్జెట్ లో వేతనాలు పెంచాలని, అంతవరకు పోరాటం కొనసాగిస్తామని, మూడు సంఘాల నేతలు, మంత్రివర్యులు, తెలియజేశాము. మంత్రివర్యుల చర్చలకు సిఐటియు అనుబంధం అంగన్వాడి సంఘం నుండి, కె. సుబ్బారావమ్మ జి. బేబీరాని, ఎన్ సి హెచ్ .సుప్రజ లు, ఏఐటీయూసీ అంగన్వాడి అసోసియేషన్ నుండి జె. లలిత, కె. ప్రేమ, శారమ్మ, ఐ ఎఫ్ టు యు అంగన్వాడి సంఘం నుండి వి ఆర్జ్యోతి, తదితరులు పాల్గొన్నారు...



# నన్ను ఇలా చేసినవాడి నాశనం చూశాకే చస్తా.. చలాకి చంటి ఎమోషనల్ కామెంట్స్..



బుల్లితెరపై జబర్దస్త్ కామెడీ షోకు ఉండే ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. ఇప్పటివరకు ఎంతోమంది హాస్యనటులకు జీవితాన్నిఇచ్చింది. ఈ షో ద్వారా కమెడియన్లుగా సినీరంగంలోకి అడుగుపెట్టి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ ఇప్పుడు సినిమాలకు, టీవీ షోలకు దూరంగా ఉంటున్నారు. జబర్దస్త్ కామెడీ షో ద్వారా గుర్తింపు పొందిన హాస్యనటులు చాలా మంది ఉన్నారు. అందులో కమెడియన్ చలాకీ చంటి ఒకరు. తన చలాకీతనం.. కామెడీ టైమింగ్ తో.. తన స్టైల్లో పంచులు వేస్తూ ప్రేక్షకులను నవ్వించారు. ఈ షో ద్వారా చాలా పాపులర్ అయ్యాడు. అలాగే సినిమాల్లో హాస్యనటుడిగా అలరించాడు. ఎప్పుడూ తన కామెడీ స్క్రిప్టులతో ప్రేక్షకులను మెప్పించిన చలాకీ చంటి.. ఆకస్మాత్తుగాసినిమాకు దూరమయ్యాడు. అదే సమయంలో గుండెకు సంబంధిత అనారోగ్యంతో చంటి ఆసుపత్రి పాలయ్యారు. ఆ తర్వాత కోలుకుని తిరిగి వచ్చాడు. కానీ సినిమాలకు , బుల్లితెరకు దూరంగా ఉంటున్నాడు. ఇదెలా ఉంటే.. చలాకీ చంటి గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరలవుతున్నాయి. సినీరంగంలో తనకు చాలా మందితో పరిచయం ఉందని.. కానీ తాను కష్టాల్లో ఉన్నప్పుడు ఏ ఒక్కరు పలకరించలేదని అన్నారు. డబ్బు ఉంటేనే ఈలోకం పలకరిస్తుందని..చివరకు మనం పెంచుకున్న కుక్క అయినా సరే దానికి రోజూ చికెన్, మటన్ తినిపిస్తేనే వచ్చి తోక ఊపుతుందని చెప్పుకొచ్చాడు. తాను జబర్దస్త్ లో ఉండి.. అటు సినిమాల్లోనూ ఈవెంట్లు స్కిట్లలో బాగా డబ్బు సంపాదిస్తున్నప్పుడు అందరూ తన చుట్టూ ఉండేవారిని.. కష్టాల్లో ఉన్నప్పుడు ఒకడు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత కష్టమైనా, నష్టమైనా డబ్బు సంపాదిస్తున్నట్లు కనిపించాలని.. లేకపోతే ఎవరూ పట్టించుకోరని.. దేనికి పిలవరని అన్నారు. ఇది కలియుగమని.. ఇక్కడ ఎవరిని నమ్మడానికి వీలు లేదని అన్నారు. తనకు ఈగో ఎక్కువ అని షూటింగ్ కు వస్తే చాలా డబ్బు తీసుకుంటానని కొంతమంది తన గురించి నెగిటివ్ గా ప్రచారం చేశారని.. తనకు సంబంధం లేని గొడవల్లో తన పేరు ఇరికించి అవకాశాలు రాకుండా చేశారని .. తన గురించి అలా ప్రచారం చేసినవారు సర్వనాశనమవుతారని.. వారి నాశనం చూశాకే చస్తానని ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం చలాకీ చంటి చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి.

## ఆర్తి అగర్వాల్ చెల్లెలు గుర్తుందా అప్పట్లో క్రేజీ హీరోయిన్ ఇప్పుడేం చేస్తుందంటే



హీరోయిన్ ఆర్తి అగర్వాల్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 16 ఏళ్ల వయసులోనే కథానాయికగా తెరంగేట్రం చేసింది. తొలి చిత్రంతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత వరుస సినిమాలతో తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. అంతలోనే ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయింది. సినీరంగుల ప్రపంచంలో హీరోయిన్లుగా ఓ వెలుగు వెలిగిన తారలు... అంతలోనే ఈ లోకాన్ని విడిచివెళ్లిపోయారు. దివ్య భారతి, సౌందర్య, సిల్క్ స్మిత వంటి తారలు సినీరంగంలో చక్రం తిప్పారు. చిన్న వయసులోనే కన్నుమూశారు. అలాగే హీరోయిన్ ఆర్తి అగర్వాల్ సైతం చిన్న వయసులోనే మరణించారు. నువ్వు నాకు నచ్చావ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఆర్తి అగర్వాల్.. ఆ తర్వాత అగ్ర హీరోలతో సరసన నటించి మెప్పించింది. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకున్న ఆమె.. బరువు తగ్గడానికి సర్జరీ చేయించుకుంది. ఆ సర్జరీ వికటించడంతో ప్రాణాలు కోల్పోయింది. ఇప్పటికీ ఆర్తి అగర్వాల్ మరణం సినీరంగానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కానీ మీకు తెలుసా.. ? ఆర్తి అగర్వాల్ చెల్లెలు సైతం ఇండస్ట్రీలో తోపు హీరోయిన్. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆర్తి అగర్వాల్ చెల్లెలు క్రేజీ హీరోయిన్. అక్క బాటలోనే నటిగా తెరంగేట్రం చేసిన ఆమె.. స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. ఆర్తి అగర్వాల్ మరణం తర్వాత ఆమె చెల్లెలు సైతం సినిమాలకు దూరమైంది. ఆమె పేరు అదితి అగర్వాల్. సరిగ్గా 23 ఏళ్ల కిందట కే. రాఘవేంద్రరావు దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా నటించిన గంగోత్రి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే నటిగా హిట్టు అందుకున్న ఆమె.. ఆ తర్వాత ఆ స్థాయిలో హిట్టు అందుకోలేకపోయింది. ఆమెకు తన అక్క స్థాయిలో క్రేజ్ తెచ్చిపెట్టలేకపోయింది. చివరగా కొడుకు సినిమాలో నటించింది. ఆ తర్వాత ఆమెకు మరో అవకాశం రాలేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ న్యూజెర్సీలో సెటిల్ అయిపోయింది. ఇప్పటికీ పెళ్లి చేసుకోకుండా సింగిల్ గానే ఉందట. సినిమాలకు దూరమైనప్పటికీ అప్పుడప్పుడు సోషల్ మీడియాలో కనిపిస్తుంది. కొన్ని రోజుల క్రితం బన్నీతో కలిసి దిగిన ఫోటో నెట్టింట వైరల్ అయ్యింది.

## పవన్ కళ్యాణ్ కోసం లారీలో జనాలు వచ్చేవారు.. ఆమె వల్లే ఆ సినిమాలో ఛాన్స్ వచ్చిందని రాశి



సీనియర్ హీరోయిన్ రాశి ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి సినిమాలు చేస్తున్న విషయం తెలిసిందే.. బాలనటిగా తెరంగేట్రం చేసి ఆ తర్వాత కథానాయికగా ఎన్నో హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. పవన్ కళ్యాణ్ సరసన గోకులంలో సీత, జగపతి బాబు జోడిగా శుభాకాంక్షలు, పెళ్లి పందిరి, స్నేహితులు, ప్రేయసి రావే వంటి హిట్ చిత్రాలతో తనదైన ముద్ర వేసింది. ఒకప్పుడు తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న హీరోయిన్స్ లో రాశి ఒకరు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించారు రాశి.. అప్పట్లో ఆమె అందానికి, నటనకు కుర్రకారు ఫిదా అయ్యారు. చైల్డ్ ఆర్టిస్టుగా ఎంట్రీ ఇచ్చిన ఆమె.. ఎన్నో హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. అప్పట్లో టాప్ హీరోయిన్ గా దూసుకుపోయిన ఆమె.. పెళ్లి తర్వాత చాలా కాలం సినిమాలకు దూరంగా ఉన్నారు. ఇప్పుడిప్పుడే రీఎంట్రీ ఇచ్చిన ఆమె.. సీరియల్స్, సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం రాశి వయసు 45 సంవత్సరాలు. ప్రస్తుతం సీరియల్స్ తో పాటు సినిమాల్లోనూ బిజీగా ఉన్న రాశి ఇటీవల పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రాశి మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. రాశి మాట్లాడుతూ.., పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో తన మొదటి సినిమా గోకులంలో సీత అనుభవాలుపంచుకున్నారు. గోకులంలో సీత సినిమాలో ఛాన్స్ రావడానికి కారణం చిరంజీవి సతీమణి సురేఖ అని తెలిపారు రాశి. శుభాకాంక్షలు సినిమాలో రాశి నటన చూసి సురేఖ గారు ఆమెను ఇంటికి పిలిపించారని తెలిపారు రాశి. దాంతో నేను చిరంజీవి గారి కోసం అనుకుని, తన ఆల్బమ్ తో వెళ్లానని, అక్కడ చిరంజీవి గారు తన ఆల్బమ్ చూసి ఒక ఫోటోషూట్ చేయిస్తానని చెప్పారని రాశి తెలిపారు. ఆతర్వాత సురేఖ గారు పవన్ కళ్యాణ్ రెండో చిత్రం గోకులంలో సీత కోసం ఒక మంచి నటి కావాలని రాశిని ఎంపిక చేశారని తెలిపారు రాశిశుభాకాంక్షలులోని ఆనందమానందమాయే, గుండె నిండా గుడి గంటలు పాటల్లో తన నటన సురేఖ గారికి ఎంతగానో నచ్చిందని తెలిపారు రాశీ. పవన్ కళ్యాణ్ కు అప్పటికే అద్భుతమైన క్రేజ్ ఉండేదని, సినిమా ప్రారంభోత్సవాలకు ప్రజలు లారీల మీద వచ్చేవారని రాశి గుర్తుచేసుకున్నారు. అయితే, గోకులంలో సీత షూటింగ్ చాలా సైలెంట్ గా , తక్కువ మంది యూనిట్ సభ్యులతో జరిగిందని, బోయపాటి శ్రీను వంటి వారు అప్పుడు అసోసియేట్స్ గా పని చేశారని అన్నారు రాశి గుర్తు చేసుకున్నారు. ఇక పవన్ కళ్యాణ్ షూటింగ్ సమయంలో చాలా రిజర్వ్ డ్ గా, కేవలం గుడ్ మార్నింగ్, బాయ్ అని మాత్రమే పలకరించేవారని తెలిపారు. చాలా సంవత్సరాల తరువాత, రాశి తన కుమార్తె మొదటి పుట్టినరోజుకు ఆహ్వానించడానికి పవన్ ను కలిశానని.. దాదాపు 15-20 నిమిషాల పాటు గోకులంలో సీత, పాటలు, తన నాట్యం, తన కుటుంబం గురించి పవన్ కళ్యాణ్ తో మాట్లాడారని, మాట్లాడిన తర్వాత పవన్ కళ్యాణ్ స్వయంగా వచ్చి తనను కారు వరకు పంపించారని రాశి గుర్తుచేసుకున్నారు రాశి.

## 'ఎన్టీఆర్ కి ఉన్న సత్తా మరెవ్వరికీ ఉండదు.. ఎవ్వరూ కూడా పోటీ కాదు'



ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఎన్టీఆర్?పై ప్రశంసల వర్షం కురిపించారు. జూనియర్ ఎన్టీఆర్?కు ఉన్నంత అపారమైన సత్తా మరే ఇతర నటుడికీ లేదని కోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. నటుడు కోట శ్రీనివాసరావు జూనియర్ ఎన్టీఆర్ నటనపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. జూనియర్ ఎన్టీఆర్?కు అపారమైన సత్తా ఉందని, మాటలు, నృత్యాలు, జ్ఞాపకశక్తిలో అగ్రస్థానంలో నిలుస్తాడని కొనియాడారు. సీనియర్ ఎన్టీఆర్ వారసత్వాన్ని విజయవంతంగా నిలబెట్టగల ఏకైక నటుడిగా ఆయన జూనియర్ ఎన్టీఆర్?ను ప్రశంసించారు. ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఎన్టీఆర్?పై ప్రశంసల వర్షం కురిపించారు. జూనియర్ ఎన్టీఆర్?కు ఉన్నంత అపారమైన సత్తా మరే ఇతర నటుడికీ లేదని కోట శ్రీనివాసరావు పేర్కొన్నారు. మహేష్ బాబు, అల్లు అర్జున్ లాంటి మంచి నటులు ఉన్నప్పటికీ, జూనియర్ ఎన్టీఆర్?లోని ప్రత్యేక సామర్థ్యం వేరని ఆయన అభిప్రాయపడ్డారు. జూనియర్ ఎన్టీఆర్ తన తాత, దివంగత నటుడు సీనియర్ ఎన్టీఆర్ వారసత్వాన్ని విజయవంతంగా నిలబెట్టగలడని, ఇప్పటికే ఆ పని చేశాడని కోట శ్రీనివాసరావు ప్రశంసించారు. జూనియర్ ఎన్టీఆర్ "వాక్ శుద్ధి", అద్భుతమైన మాట పఠనం, మంచి జ్ఞాపకశక్తి, చక్కని డ్యాన్స్ లాంటి అనేక ప్రతిభలను కలిగి ఉన్నాడని ఆయన వివరించారు. చంద్రమోహన్ లాగే, జూనియర్ ఎన్టీఆర్ పొట్టిగా ఉన్నప్పటికీ, అది అతని ప్రత్యేకతకు తోడ్పడుతుందని, అది అతనికి అడ్డంకి కాదని ఆయన పేర్కొన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఎవరికీ పోటీ కాదని, అతనికి ఎవరూ పోటీ కారని కోట శ్రీనివాసరావు అన్నారు. "బృందావనం" షూటింగ్ సమయంలో జూనియర్ ఎన్టీఆర్ తనను "బాబాయ్" అని పిలిచేవాడని ఆయన గుర్తుచేసుకున్నారు.

## ఇదేం ట్విస్ట్.. అప్పుడే ఓటీటీలో కార్తీ కొత్త సినిమా.. తెలుగులోనూ స్ట్రీమింగ్.. అధికారిక ప్రకటన




కోలీవుడ్ స్టార్ కార్తీ హీరోగా నటించిన తాజా చిత్రం 'వా వాత్తియార్?'. సంక్రాంతికి విడుదలైన ఈ మూవీ ఓ మోస్తరుగా ఆడింది. అయితే ఈ సినిమాను 'అన్నగారు వస్తారు' పేరుతో తెలుగులోకి రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ థియేటర్స్? దొరకకపోవడంతో టాలీవుడ్?లో విడుదల కాలేదు. తమిళ స్టార్ కార్తీ హీరోగా వచ్చిన లేటెస్ట్ సినిమా 'వా.. వాతియార్'. దర్శకుడు నలన్? కుమారస్వామి తెరకెక్కించిన ఈ సినిమాలో ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్ గా నటించింది. పలు సార్లు వాయిదా పడిన ఈ సినిమా ఎట్టకేలకు సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీజర్, ట్రైలర్ లు ఆసక్తికరంగా ఉండడంతో ఈ సినిమాపై అంచనాలు మంచిగానే ఉన్నాయి. అయితే విడుదల తరువాత మాత్రం అంతగా రెస్పాన్స్ రాలేదు. స్టోరీ, స్క్రీన్ ప్లే చాలా నీరసంగా ఉన్నాయని విమర్శలు వచ్చాయి. ఇదిలా ఉంటే ఇదే సినిమాను 'అన్నగారు వస్తారు' అనే టైటిల్ తో తెలుగులో కూడా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ సంక్రాంతి సమయంలో థియేటర్స్ దొరక్క పోవడంతో తెలుగు డబ్బింగ్ వెర్షన్ విడుదల కాలేదు. అయితే ఇప్పుడు ఈ సినిమాను డైరెక్టుగా ఓటీటీలోకి తీసుకొస్తున్నారు. ఒరిజినల్ వెర్షన్ తో పాటు తెలుగు, కన్నడం, హిందీ, మలయాళం భాషల్లో కార్తీ సినిమాను స్ట్రీమింగ్ కు రానుంది. ఈ మేరకు అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. 'అన్నగారు వస్తారు' ఓటీటీ హక్కులను ప్రముఖ సంస్థ అమెజాన్ ప్రైమ్ దక్కించుకుంది. ఈ మేరకు జనవరి 28 నుంచి ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయనున్నట్లు ఓటీటీ సంస్థ అధికారికంగా ప్రకటించింది. స్టూడియో గ్రీన్? బ్యానర్?పై కేఈ జ్ఞానవేల్? రాజా నిర్మించిన ఈ సినిమాలో సత్యరాజ్, రాజ్?కిరణ్, నిళల్?గళ్ రవి, ఆనందరాజ్, శిల్పా మంజునాథ్, కరుణాకరన్, జి.ఎం. సుందర్, మధుర్ మిట్టల్ వడివుక్కరసి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. మరి థియేటర్స్ లో నెగెటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమాకు ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి.




## అందాలతో కవ్విస్తున్న అవికా గోర్.. ఫోటోలకు ఫిదా అవ్వాల్సిందే







చిన్నారి పెళ్లికూతురు అనగానే అవికా గోర్ గుర్తుకోచేస్తుంది. అంతలా ఆ సీరియల్ ద్వారా పాపులర్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. సీరియల్ లో చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న అవికా ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. చిన్నారి పెళ్లికూతురు అనగానే అవికా గోర్ గుర్తుకోచేస్తుంది. అంతలా ఆ సీరియల్ ద్వారా పాపులర్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. సీరియల్ లో చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న అవికా ఆతర్వాత హీరోయిన్ గా మారి సినిమాలు చేసింది. తెలుగులో రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో ప్రేక్షకులను హీరోయిన్ గా పలకరించింది. ఈ ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తొలి సినిమాతోనే హీరోయిన్ గా మంచి విజయాలను అందుకుంది. తెలుగులో రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో ప్రేక్షకులను హీరోయిన్ గా పలకరించింది. ఈ ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తొలి సినిమాతోనే హీరోయిన్ గా మంచి విజయాలను అందుకుంది. ఆతర్వాత తెలుగులో వరుసగా అవకాశాలు అందుకుంది. రాజ్ తరుణ్ తో సినిమా చూపిస్తా మామ అనే సినిమాతో మరో హిట్ అందుకుంది. ఆతర్వాత రాజుగారి గది 3, ఎక్కడికి పోతావు చిన్నవాడా లాంటి సినిమాలతో మంచి విజయాలను అందుకుంది. ఆతర్వాత తెలుగులో వరుసగా అవకాశాలు అందుకుంది. రాజ్ తరుణ్ తో సినిమా చూపిస్తా మామ అనే సినిమాతో మరో హిట్ అందుకుంది. ఆతర్వాత రాజుగారి గది 3, ఎక్కడికి పోతావు చిన్నవాడా లాంటి సినిమాలతో మంచి విజయాలను అందుకుంది. కానీ ఈ చిన్నది హీరోయిన్ గా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. దాంతో బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ కూడా పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత ఈ చిన్నదని మెల్లగా అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. ఈ క్రమంలోనే పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని మొదలుపెట్టింది. కానీ ఈ చిన్నది హీరోయిన్ గా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. దాంతో బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ కూడా పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత ఈ చిన్నదని మెల్లగా అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. ఈ క్రమంలోనే పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని మొదలుపెట్టింది. ఇక ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ క్రేజీ ఫోటోలను షేర్ చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలకు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ క్రేజీ ఫోటోలను షేర్ చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలకు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559